మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
visit: www.visakhasamacharam.com
Postal License No. VSP / 96/ 2021 - 23

విశాఖ సమాచారం

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 272 విశాఖపట్టం, 19 ఆగస్టు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com,పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

గత స్మృతులకు దర్పణం ఛాయాచిత్రం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గత స్మృతులకు దర్పణంగా నిలిచేది ఛాయాచిత్రం మాత్రమేనని రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి మంత్రి గుడివాడ అమర్ నాథ్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వాల్తేర్ ఫోటోగ్రఫిక్ సొసైటీ స్థానిక వేమన మందిరంలో గురువారం ఏర్పాటుచేసిన మెగా ఫోటో ఎగ్జిబిషన్ ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని అద్భుత అందాలను కళ్లకు కట్టినట్లు చూపించగల శక్తి సామర్థ్యం ఒక్క ఫోటోగ్రాఫర్ కి మాత్రమే వుందని అన్నారు. కాలానుగుణంగా ఫోటోగ్రఫీలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి అని అన్నారు. డిజిటల్ ఫోటోగ్రఫీ వచ్చిన తరువాత చాయచిత్రాలు మరుగున పడిపోయాయి అని మంత్రి అమర్ నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్టిల్ కెమెరాలతో ఫోటోలు తీసి, వాటిని చాయచిత్రాలుగా మలచి భద్రత పరచుకోవలసి అవసరం ఎంతైనా వుందని ఆయన అన్నారు. అలాగే ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యానికి మరింత పదునుపెట్టి ఫోటోగ్రఫీ ఖ్యాతిని పెంచాలని అమర్ నాథ్ విజ్ఞప్తి చేశారు. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్లకు ప్రత్యేక గుర్తింపు అవసరమని, వీరికి ప్రభుత్వ పరంగా సహకారాన్ని అందిస్తామని మంత్రి అమర్ నాథ్ హామీ ఇచ్చారు.

పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ఫోటోలు జీవితాలను మార్చేస్థాయని అన్నారు. పూర్వం ఫోటోలు మాత్రమే చూసి పెళ్లి సంబంధాలు కుదుర్చుకునే వారని చెప్పారు. రాజకీయ నాయకులను పదవులలో కూర్చో పెట్టాలన్నా, దించేయాన్నా ఆ శక్తి ఫోటోగ్రాఫర్లకు, వారు తీసిన ఫోటోలకు వుందని యార్లగడ్డ చమత్కరించారు.

లీడర్ పత్రిక అధినేత రమణ మూర్తి మాట్లాడుతూ, పత్రికలో వార్త ఎంత ప్రధానమైనదైనా, ఆ వార్తకు సంబంధించిన ఫోటోనే పాఠకులు ముందుగా చూస్తారని, ఆ ఫోటో, ఆ వార్త సారాంశాన్ని వ్యక్తీకరిస్తుందని అన్నారు. నక్సల్స్ నాయకుడు కొండపల్లి సీతారామయ్య ను తాను అత్యంత రహస్యంగా ఇంటర్వ్యూ చేశానని, తాను నిజంగా ఆ ఇంటర్వ్యూ చేశానని తాను తీసిన ఫోటోల ద్వారానే బాహ్య ప్రపంచానికి తెలియచేశానని, అది ఫోటోకు వున్న గొప్పతనం అని రమణమూర్తి చెప్పారు.

ఈ కార్యక్రమానికి సొసైటీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ కోదండరామయ్యని,సొసైటీ గౌరవ అధ్యక్షులు ప్రసాదరావును మంత్రి అమర్ నాథ్ ఘనంగా సత్కరించారు. అంతకు ముందు ఫోటో ఎగ్జిబిషన్ లో పొందుపరచిన సుమారు 800 ఫోటోలను మంత్రి అమర్ నాథ్ ,యార్లగడ్డ తదితరులు సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు సేత్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగంపై కఠిన చర్యలు చేపట్టాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): :జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు, ఎస్ ఈ బి అధికారులతో ఆగస్టు 18న జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, ఐపీఎస్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ నాటుసారా, మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, అమ్మకాలపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. నాటుసారా, మాదక ద్రవ్యాల వినియోగం సమాజంపైన, యువతపైన తీవ్ర ప్రభావం చూపుతున్నారు. వీటి వినియోగం కారణంగా యువత చెడు మార్గం పడుతున్నారన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. నాటుసారా, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలు సమాజంపై ప్రభావం చూపకుండా పోలీసు అధికారులు, వైఎస్ ఈ బి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముందస్తు సమాచారం సేకరించి, దాడులు ముమ్మరం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. నాటుసారా, మాదక ద్రవ్యాల నివారణకు చట్టాలు, నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. జిల్లా సరిహద్దులు వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. నాటుసారా, మాదక ద్రవ్యాలతో సంబంధం కలిగిన 265 మందిని గత ఏడాది అరెస్టు చేయగా, 431 మందిని ఈ ఏడాది అరెస్టు చేయడం జరిగిందన్నారు. 20 వేల లీటర్ల నాటుసారా,

(మిగతా 2లో)

మళ్లీ హైకోర్టుకు ఏబీ వెంకటేశ్వరరావు

అమరావతి : ఏపీలో వైసీపీ సర్కార్ కు, సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు మధ్య పోరు ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. గత టీడీపీ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ ఛీఫ్ గా పనిచేసిన ఏబీ వెంకటేశ్వరరావును వైసీపీ ప్రభుత్వం రాగానే సస్పెండ్ చేశారు. గూఢచర్య పరికరాల్ని అక్రమంగా కొనుగోలు చేశారన్న ఆరోపణలతో సస్పెండ్ చేసి అప్పటి నుంచి జీతం కూడా ఇవ్వలేదు. కానీ ఆయన సుప్రీంకోర్టు వరకూ వెళ్లి సస్పెన్షన్ రద్దు చేయించుకున్నారు. కానీ ప్రభుత్వం జీతం బకాయి మాత్రం అప్పటి నుంచి ఇవ్వలేదు.

సస్పెన్షన్ విధించిన కాలం నుంచి జీతం బకాయిలు ఇవ్వాలని ఏబీ వెంకటేశ్వరరావు కోరుతుండగా.. ప్రభుత్వం మాత్రం సస్పెన్షన్ ఎత్తేసిన సమయం నుంచి మాత్రమే చెల్లింపులు చేసింది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి దీనిపై ఎన్ని విజ్ఞప్తులు చేసినా

(మిగతా 2లో)

డైట్ లో ఉద్యోగ అవకాలపై అవగాహనా సదస్సు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక డైట్ కళాశాలలో ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు విదేశాలలో విద్య మరియు ఉద్యోగ అవకాలపై అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ సదస్సుకు వ్యక్తగా అమెరికా వాస్తవ్యులు పి. హరి రమణమూర్తి, గ్లోబల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఐటి ఆప్టిమేషన్స్, డెట్రాయిట్, యుస్ఏ పాల్గొన్నారు. హరి రమణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కంపెనీలు కేవలం నైపుణ్యంను మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నారు అని అందుకు అనుగుణంగా విద్యార్థి దశ లోనే నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకోవాలిన అవశ్యకతను వివరించారు. ఈనాటి పోటీ ప్రపంచం లో విజయ సాధనకు దీక్ష పట్టుదల సమయపాలనతో ప్రపంచ స్థాయి నైపుణ్యం సంపాదించుకోవచ్చు అని పలు ఉదాహరణలు తెలియజేసారు.ఈ సదస్సు లో టిపిఓ హేమంత్ కుమార్ మాట్లాడుతూ నిబద్ధత కార్యాచరణ అభిరుచి ఉంటేనే విదేశాల లో విద్య ఉద్యోగ అవకాశాలు వరిస్తాయి అని పేర్కొన్నారు . స్కిల్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ అకాడెమిక్ సబ్జక్ట్ తో పాటు వివిధ కోర్సులు నేర్చుకోవాలని సూచించారు. డైట్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి లో విద్య ఉద్యోగాలు సంపాదించాలంటే వారికి నైపుణ్యం కూడా అంతర్జాతీయ స్థాయి లో ఉండాలని సూచించారు. సదస్సు ముగింపు దశ లో శ్రీ హరి రమణమూర్తి ని శాలువా తో సన్మానించి జ్ఞాపిక ను బహుకరించారు. ఈ కార్యక్రమం లో వివిధ విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

రెయిన్ బో హాస్పటల్‌లో అక్యూపేషనల్ థెరపీ సెంటర్ ప్రారంభం

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): ఆరిలోవ హెల్త్ సిటీ లోగల రెయిన్ బో హాస్పిటల్ లో అక్యూపేషనల్ సెంటర్ ను గురువారం ప్రారంభించారు. ఏడియాట్రిక్ న్యూరాలజి డిసార్డెంట్ అటిజం, ఎదుగుదల లోపం ఉన్న పిల్లల కోసం అక్యూపేషనల్ థెరపీ ఎదుగుదలకు అవసరమైన చికిత్సలు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది . దీని వలన విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, కోస్తాంధ్ర జిల్లాలకు ఉపయోగపడుతుంది పేర్కొన్నారు . ఈ ప్రారంభోత్సవంలో డాక్టర్ . బుచ్చిరాజు, ఆంధ్ర మెడికల్ కాలేజ ప్రిన్సిపల్, డాక్టర్. చక్రవర్తి హెచ్ఓడీ పీడియాట్రిక్స్ , ఆంధ్ర మెడికల్ కాలేజ్. డాక్టర్. ప్రేరణ న్యూరాలజిస్ట్, రెయిన్ బో హాస్పిటల్ తదితరులు పాల్గొన్నారు.

రాయగడ తీరానికి ఏకే-47లతో బోటు

ముంబై: మహారాష్ట్రలోని రాయగడ తీరంలో ఆయుధాలతో లభించిన ఓ పడవ కలకలం సృష్టించింది. ఆ బోటులో మూడు ఏకే-47 రైఫిల్స్ లభ్యమయ్యాయి. దీంతో ఆ ప్రాంతం మొత్తం పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. అయితే, దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి.

లేడీహాన్ అనే పడవ ఆస్ట్రేలియా పౌరులు హానా లార్కిన్ అనే మహిళకు చెందినదని పోలీసులు తేల్చారు. దీంతో ఎలాంటి సెక్యూరిటీ థ్రెట్ లేదని స్పష్టం చేశారు పోలీసులు. మరోవైపు, రాయగడ్ తీరంలో లభించిన ఆ బోటు వద్దకు ఎన్సీపీ బృందం బయల్దేరింది.

ఒమన్ కోస్ట్ సమీపంలో ఈ ఏడాది జూన్ నెలలో ఈ బోటులోని సిబ్బందిని రక్షించినట్లు అధికారులు తెలిపారు. ఆయుధాల విక్రయదారును సంప్రదించగా.. మిస్సైనట్లు చెప్పిన ఆయుధాలు ఈ పడవలో ఉన్నాయని తేలింది.

మహారాష్ట్ర హోంమంత్రిత్వ శాఖ ప్రకారం.. జేమ్స్ హెబార్ట్ మాట్లాడుతూ.. మస్కట్ నుంచి ఈ బోటు యూరోప్ వెళుతోంది. జూన్ 26న ఉదయం 10 గంటలకు ఇంజిన్ ఫెయిలైంది. దీంతో ఒంటిగంట ప్రాంతంలో సెయిలర్లు సాయం కోసం సంప్రదింపులు జరిపారు. ఓ కొరియన్ వాట్సప్.. పడవలోని సిబ్బందిని కాపాడింది. బోటును ఒమన్ కు అప్పగించింది.

రాయగడ్ తీరంలో లభించిన బోటు ఆస్ట్రేలియాకు చెందిన మహిళది. ఈ ఘటనపై సెంట్రల్ ఏజెన్సీలతోపాటు మహారాష్ట్ర పోలీసులు కూడా దర్యాప్తు జరుపుతున్నారని డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ తెలిపారు.

సముద్రం కొంత అలజడిగా ఉండటంతో బోటును లాగలేకపోయారు. ప్రస్తుతం ఆ బోటు హరిహరేశ్వర్ తీరంలో ఉందని పోలీసులు తెలిపారు. ఈ బోటు వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

దేవాలయాలలో ప్లాస్టిక్ వస్తువులను నిర్మూలించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి పరిధిలోగల శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రసాద వితరణకు నిషేధిత ప్లాస్టిక్ బ్యాగుల వినియోగించరం ఆపివేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. గురువారం ఆయన నాలుగవ జోన్ పరిధిలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ కొల్లి సింహాచలం తదితరులు కమిషనర్ కు స్వాగతం పలికి అమ్మవారి దర్శనంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపులు నగర ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. తదుపరి ప్రజలకు అందించే ప్రసాదాలను నిషేధిత ప్లాస్టిక్ లో అందిస్తుండటం గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. గత మూడు నెలల నుండి ప్లాస్టిక్ ను నగరంలో నిషేధించామని, కానీ ఆలయ అధికారులు ఇప్పటికీ ప్రత్యామ్నాయ మార్గం చూపలేక పోతున్నారన్నారు. ఇకపై ప్లాస్టిక్ వస్తువులు బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులలో భక్తులకు ప్రసాదం అందించాలన్నారు. అమ్మవారికి సమర్పించే పసుపు కుంకుమ ప్యాకెట్లు కూడా నిషేధిత ప్లాస్టిక్ తో ఆ ప్రాంగణమంతా నిండి ఉండకూడదని ఆలయ అధికారులకు తెలిపారు. ఎంతో పవిత్రత గల అమ్మవారి ఆలయంలో, ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆలయ అధికారులను ఆదేశించారు. అనంతరం కనకమహాలక్ష్మి అమ్మవారి రోడ్డు మార్గంలో దుకాణదారులు, రోడ్డును ఆక్రమించి వాహన దారులకు ఇబ్బంది కలిగిస్తూ వ్యాపారాలు చేస్తున్నారని, ప్రతి వ్యాపారి వద్ద నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు, క్యారీ బ్యాగులు కలిగి ఉండటం గమనించి శానిటరీ ఇన్స్పెక్టర్ కామేశ్వర్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలను తొలగించి, దుకాణాలలో ప్లాస్టిక్ అమ్మకుండా ఉండేటట్టు చర్యలు చేపట్టాలని, సంబంధిత ఆలయ అధికారులను ఆదేశించారు. దేవస్థానం మార్గంలో ఆక్రమణలను వెంటనే తొలగించాలని నాలుగవ జోనల్ కమిషనర్ చక్రవర్తిని ఫోన్ ద్వారా ఆదేశించారు.

ట్రస్టు బోర్డు చైర్మన్ మాట్లాడుతూ ఇకపై ప్లాస్టిక్

(మిగతా 2లో)

ఏయూను సందర్శించిన నెదర్లాండ్స్ ప్రతినిధులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నెదర్లాండ్స్‌లోని వాగెనింగెన్ విశ్వవిద్యాలయం అకౌంట్ మేనేజర్(ఏసియా) జ.కళ్యాణ చక్రవర్తి సందర్శించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఆహార, వ్యవసాయ రంగాలలో సంయుక్త పరిశోధనలు జరిపే దిశగా ప్రాథమిక చర్చలు జరిపారు. పరిశోధన, ఇన్నోవేషన్ రంగాలలో కలసి పనిచేయాలని, ఏయూలో నూతనంగా నెలకొల్పుతున్న ఫుడ్ టెస్టింగ్ లాబరేటరీలో భాగస్వామ్యం కావాలని వీసీ సూచించారు. వ్యవసాయ రంగంలో అధునిక సాంకేతిక విధానాలు, ఉత్పత్తిని పెంపొందించడం, రైతుకు లాభదాయకంగా చేయడం వంటి అంశాలపై చర్చించారు.

సిజెంట ఫౌండేషన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.భాస్కర రెడ్డి సైతం ఏయూ వీసీతో సమావేశమయ్యారు.వ్యవసాయ రంగంలో పని చేస్తున్న తమ సంస్థ కార్యకలాపాలు, ఏయూతో భాగస్వామ్యం చేయడానికి అనువైన పరిస్థితులు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సీఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

మాదక ద్రవ్యాల వినియోగంపై కఠిన చర్యలు చేపట్టాలి

1.32 లక్షల లీటర్ల బెల్లం ఊట స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమ వ్యాపారాలు నిర్వహించే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. మాదక ద్రవ్యాలు, నాటుసారా, మద్యం, ఇతర మత్తు పదార్థాల వలన గృహ హింస, ఈవ్ టీజింగ్ తదితర నేరాలు పెరుగుతున్నాయన్నారు. కావున, సమాజ శ్రేయస్సు దృష్ట్యా పోలీసు అధికారులు,ఎస్ ఈ బి అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశించారు.ఈ సమావేశంలో డీఎస్పీలు, సిఐలు, ఎస్ ఈ బి అధికారులు పాల్గొన్నారు.

మళ్లీ హైకోర్టుకు ఏబీ వెంకటేశ్వరరావు

పట్టించుకోకపోవడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. తనకు సస్పెన్షన్ విధించిన సమయం నుంచి బకాయిలు ఇప్పించాలని, ఈ విషయంలో హైకోర్టు ఉత్తర్వులు ధిక్కరించిన ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని ఏబీ వెంకటేశ్వరరావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

ఏబీ వెంకటేశ్వరరావు పిటిషన్ విచారించిన న్యాయస్థానం.. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ సెప్టెంబర్ 15కి వాయిదా వేసింది. ఏబీ తన పిటిషన్ లో సస్పెన్షన్ విధించిన నాటినుంచి పూర్తి జీతం ఇవ్వాలంటూ సీఎస్‌కు రెండుసార్లు లేఖ రాసినట్లు పేర్కొన్నారు. అయినా తనకు జీతం ఇవ్వలేదని కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. తనకు కేవలం 2022 ఏప్రిల్ 22 నాటి నుంచే జీతం ఇచ్చారని, హైకోర్టు ఉత్తర్వులను ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు.

దేవాలయాలలో ప్లాస్టిక్ వస్తువులను నిర్మూలించండి

కవర్లను, క్యారీ బ్యాగులను లేకుండా చర్యలు చేపడతామంటూ, అలాగే దుకాణ దారులను కూడా ప్లాస్టిక్, క్యారీ బ్యాగులు, కవర్లు, తదితర ప్లాస్టిక్ వస్తువులు కూడా వాడకుండా ఉండేటట్లు ఉత్తర్వులు జారీ చేస్తామని కమిషనర్ కు తెలిపారు.

ఈ పర్యటనలో పూజారులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ద్వారకా తిరుమల రావు ను మర్యాద పూరకంగా కలిసిన ఎస్పీ

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రానికి విచ్చేసి అర్జీని వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ద్వారక తిరుమలరావు ని మన్యం జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి, జ్ఞాపికగా మొక్కను అందజేశారు. ఆర్జీని ఎండి ద్వారక తిరుమలరావు పోలీసుల నుండి వందనం స్వీకరించి, ఎస్పీ క్యాంప్ కార్యాలయం, అతిథి గృహం ఇతర భవనాలను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రత పరిస్థితిని ఆయన జిల్లా ఎస్పీని అడిగి తెలుసుకున్నారు.జిల్లా ఎస్పీ వెంట పార్వతీపురం మన్యం డిఎస్పీ ఎ.నుభాష్, ఎస్సై ఎన్.శ్రీనివాసరావు, పార్వతీపురం సిఐ విజయానంద్, ఇతర పోలీసు అధికారులు ఉన్నారు.

గడ్డి మందు తాగి వ్యక్తికి అస్వస్థత

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): గడ్డి మందు తాగి వ్యక్తి అస్వస్థతకు గురైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్ట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జియ్యమ్మవలస మండలం సిమిలిగూడ పంచాయతీ తాటికెల గ్రామానికి చెందిన మీనక ప్రసాద్ ఆ గ్రామంలో స్వీయరు గా పనిచేస్తున్నాడు. కొన్ని సంవత్సరాల నుంచి ఫిట్స్ జబ్బు ఉంది, త్రాగుడు అలవాటు కూడా ఉంది. గురువారం ఉదయం ఫిట్స్ వచ్చి ఏదేదో మాట్లాడుతూ పిచ్చిగా ప్రవర్తిస్తూ ఇంట్లో ఉన్న గడ్డి మందును ఇంటి వెనకాల వెళ్లి త్రాగాడు. వెంటనే కింద పడిపోగా అతని భార్య జోత్రి గమనించి వెంటనే గుమ్మలక్ష్మీపురం పి.హెచ్.సి కి తీసుకుని వెళ్లి జాయిన్ చేయగా వైద్యులు చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108ద్వారా పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఔట్ పోస్ట పోలీసులు వివరాలు నమోదు చేసినట్లు తెలిపారు.

నేటినుండి 29 వరకు శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగ వేడుకలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): మండలం లోని, తాటితూరు గ్రామంలో ఉన్న తాటితూరు కల్లాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు19 నుంచి 29 వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రబోధ సేవాసమితి- ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు చెప్పారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమాలతో మొదలవుతుందని చెప్పారు. అంతేకాకుండా ప్రతిరోజూ ఉదయం 7కు,సాయంత్రం 7 కు పూజా కార్యక్రమాలు శ్రీశ్రీశ్రీ అవార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి సంబలనాత్మక ఆధ్యాత్మిక గ్రంధములు & ప్రసంగాలు డివిడి ప్రదర్శన ఉంటుందని తెలిపారు. 29 న మధ్యాహ్నం 2గంటల నుండి తాటితూరు గ్రామంలో ఊరేగింపు జరుగుతుందని చెప్పారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ 77వ వర్ధంతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అబ్బుల్ కలాం జయంతి వేడుకల్లో భాగంగా అబ్బుల్ కలాం సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రింగ్ రోడ్డు ఎసివన్ కళ్యాణ మండపం సమీపంలోస్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 77వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. సినీ నిర్మాత బొడ్డేడ శివాజి బొడ్డేడ కమల్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది . కార్యక్రమంకు ముఖ్య అతిథిగా అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. అనంతరం సుభాష్ చంద్రబోస్ వర్ధంతి జయంతి సందర్భంగా పర్యావరణం పరిరక్షణ బాధ్యతగా తీసుకొని విశాఖ జిల్లా ,అనకాపల్లి జిల్లాలో సుమారు 3 లక్షల వివిధ మొక్కలను తన సొంత నిధులతో పంపిణీ చేసిన ఇండియా ఆఫ్ రికార్డ్ అవార్డు గ్రహీత బొడ్డేడ వెంకట అప్పారావును రత్నాకర్ సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జగన్నాథస్వామి ఆలయ వైర్మన్ దాడి ఈశ్వరరావు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ వైర్మన్ విల్లూరి సైదారావు, కర్రి నాన్యసినాయుడు, కొణతాల రాజు,వాసుపల్లి తాతయ్యలు ,గవర కార్పొరేషన్ డైరక్టర్ శిలపర శెట్టి బాబీ, కొవ్వాడ వాసు, జోగేగల శ్రీను ,ఉళ్ళ సతీష్ ,కర్రి నిఖిల్ యాదవ్, రేబాక మధు, జెర్రిపోతుల ధర్మ, కొత్త గోపాలకృష్ణ, వేగి పవన్ కుమార్, ఆదారి రవి కుమార్, గాజుల రాంబాబు, నాగులాపల్లి గ్రామపెద్దలు యువకులు దాడి అభిమాన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ వాహనాలు రాకపోకలపై నిఘా పెట్టండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): క్లాప్ వాహనాల రాకపోకలపై నిఘా ఉంచాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రెండవ జోన్ ఎంఎసివి-2 ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎంఎసివి-2 నుండి వెళ్ళే ప్రతి వాహనంపై నిఘా ఉంచాలని, నిర్ణయించిన సమయం ప్రకారం వాహనం విధులలో వుండాలని, ప్రతి వాహనం ఏ ఏ అధికారి అధీనంలో వుందని, ప్రతీ వాహనం ఎన్ని ట్రిప్పులలో చెత్త తరలిస్తోందని అధికారులను అడిగితెలుసుకున్నారు. వాహనాలు మరమ్మత్తులు, క్లచ్ష్ కంపోస్టు బిన్లు మరమ్మత్తులు ఎక్కడ నిర్వహిస్తున్నారు, బెండర్ ప్రక్రియ, సిబ్బంది విధులు మొదలైన వివరాలు ప్రధాన కార్యాలయానికి నమర్పించాలని ఆదేశించారు. జేసిబి డ్రైవర్ కు ఫోన్ చేసి ఏ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నారు, మీ అధికారి ఎవరు? అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనం విధులు పూర్తి అయిన వెంటనే వాహనాన్ని శుభ్ర పరచాలని, టైర్లు, ఇంజన్ ఆయిల్, గేర్ ఆయిల్, లైట్, సెల్ఫ్ మోటార్ మొదలైనవి ముందుగానే సరిచూసుకోవాలని డ్రైవర్లకు తెలిపారు.

అనంతరం ముదనర్థోవలోని డంపింగ్ యార్డును సందర్శించి "వే" బ్రిడ్జి ని పరిశీలించారు. చెత్త తరలించే వాహనాలు, తడి-పొడి చెత్తను వేరు వేరుగా తీసుకు రావాలని, పొగైన చెత్తను వెంట వెంటనే కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించాలని, ప్రతి వాహనం నిర్ణయించిన ట్రిప్పుల ప్రకారం చెత్త తరలించేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెవిన్‌ఎల్బి శాస్త్రి, జోనల్ కమిషనర్ బి. రాము, ఏసిపి శాస్త్రి, ఎఎంఒహెచ్ డాక్టర్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజనీరు మత్స్య రాజు, డి.ఇ.లు వంశీ, శ్రీ రామమూర్తి, ఎంఎసివి ఇంచార్జ్ నాగ రాజ్, ఎ.ఇ.లూ తదితరులు పాల్గొన్నారు.

జోరువానలో సైతం కొనసాగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): తీవ్రమైన ఎండైనా, బోరున కురిసే వర్షమైన ఇలా కాలం ఏటువంటి పరీక్ష పెట్టినా నరే తాను నిర్వహించే కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగించే మనస్తత్వం కలిగిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు వరుసగా 64వ రోజున 25వ సచివాలయం, పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల వైకేఏం కాలనీలో రెండవ పూట గడప గడపకు వెళ్లి ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుంటూ ప్రభుత్వం వారికి అందించిన సంక్షేమ సపోయాన్ని తెలియజేస్తూ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మీరంతా మరొకమారు ఆశీర్వదించాలని కోరుతూ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు సహితం కొనసాగుతున్నారు.

ఆగస్టు 26వ తేదీన బీచ్ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆగస్టు 26వ తేదీన బీచ్ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి లక్ష్మీశ పేర్కొన్నారు. గురువారం ఆయన జోడుగుళ్లపాలెం సముద్రతీర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణకు "బీచ్ క్లీనింగ్" కార్యక్రమం "పార్లే ఫర్ ది ఓషన్" సంస్థ ప్రతినిధులైన జోనాస్ జెర్, అల్వేనియా లావెన్ రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో కలసి నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరం పరిశుభ్రతకు, తీర ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగా జివిఎంసి, రాష్ట్ర ప్రభుత్వం, "పార్లే ఫర్ ది ఓషన్" సంస్థ ప్రతినిధులతో కలిసి పని చేయడం జరుగుతుందని ఇందులో భాగంగా విశాఖ తీర ప్రాంతాన్ని 40 విభాగాలుగా విభజించి ఒక ప్రాంతంలో ఇద్దరు వార్డు కార్యదర్శులను, వారి పరిధిలో పది మంది వాలంటీర్లు, పారిశుధ్య కార్మికులను టీములుగా ఏర్పాటుచేయడం జరిగిందని, ఈ టీమ్ లు వారికి నిర్దేశించిన ప్రాంతాలలో ప్రజలు వివిధ స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఆగస్టు 26వ తేదీన తీర ప్రాంతాలలో బీచ్ క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు వార్డు సచివాలయ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెవిన్‌ఎల్బి శాస్త్రి, జోనల్ కమిషనర్లు, ఎఎంఒహెచ్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రవాణా ఆధారిత అభివృద్ధి అంశాలపై సదస్సు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జివిఎంసి పరిధిలో రోడ్లు, కూడళ్లను అభివృద్ధికి సంబంధించి రవాణా ఆధారిత అభివృద్ధి కార్యక్రమాలపై జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ గురువారం తన ఛాంబర్లో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, బిల్డర్లు, ఇంజనీర్లతో కలసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ, జివిఎంసి పరిధిలో గల రోడ్లు, కూడళ్లను అభివృద్ధి పరుచుటకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రవాణా ఆధారిత అభివృద్ధి (ట్రాన్సిట్ ఓరియంటెడ్ డెవలప్మెంట్- TOD) కార్యక్రమం సంబంధించి నగరంలో గల బిల్డర్లు, ఎల్టిపీలు, ఆర్కిటెక్ట్ లు, నేరేడ్కో క్రెడాయ్ ప్రతినిధులకు అవగాహన కల్పించుటకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ టీటీడీ పాలసీ ఉపయోగాలకు సంబంధించి వాటి రూపకల్పన, నమూనా పటములు, విధి విధానములను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చీఫ్ సిటీ ప్లానర్ వివరించిన అంశములకు సంబంధించి, బిల్డర్లు, ఆర్కిటెక్ట్ నరేడ్ ట్కో , క్రెడాయ్ ప్రతినిధులు అవగాహన పరుచుటకై ఈ నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సిసిపి సురేష్, సిటీ ప్లానర్, ఇంజనీర్లు, ఆర్కిటెక్టు, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శుక్రవారం 19-8-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయనం వర్ష రుతువు
శ్రావణ మాసం

తిథి : అష్టమి రా. 11.02
నక్షత్రం : కృత్తిక రా. 01.54 వ.
వర్జ్యం : మ. 12.46 ల 02.31 వ.

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

అనాథ శవానికి అంత్యక్రియలు

తారిపేట, (విశాఖ సమాచారమ్): స్థానిక 12వ వార్డ్ పెద్దగదిలి గ్రామం శివాలయం వద్ద గత 12 ఏళ్లగా నివాసముంటున్న సుబ్బారావు అనే బిచ్చగాడు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండటంతో స్థానికులు సహాయంతో కేజహెచ్ ఆస్పత్రికి తరలించారు. దీంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. మృతి చెందిన సుబ్బారావుకు వంశీకృష్ణ యువసేన ధూళి రథం తన సొంత నిధులతో శ్రీకృష్ణ యువజన సేవా సంఘం అధ్యక్షులు బొట్ట అప్పలరాజు , గ్రామ సంఘ సభ్యులతో కలిసి అంత్యక్రియలు ఘనంగా జరిపారు. అనాథ శవానికి అండగా నిలిచి ,తన సొంత నిధులతో అంత్యక్రియలు జరిపిన ధూళి రథం కి గ్రామ సంఘం పెద్దలు, వివిధ సంఘాల నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 77వ వర్ధంతి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భారత స్వాతంత్ర్య సమరవీరులలో అగ్రగణ్యుడు, అలుపెరుగని పోరాటంతో, ఓటమేరుగని వ్యక్తిత్వంతో, మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి శ్రీ నేతాజి సుభాష్ చంద్రబోస్ 77వ వర్ధంతి సందర్భంగా వై.యస్.ఆర్.సి.పి జీవీఎంసీ 3వ వార్డ్ తరపున వారి స్మృతి కి ఘన నివాళులు అర్పించడమైనది. ఈ కార్యక్రమంలో భీమిలి జీవీఎంసీ 3వ వార్డు వైస్‌ఆర్‌సిపి అధ్యక్షులు అల్లివిల్లి నరసింగరావు, మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజీ, వాసుపల్లి ఎల్లాజీరావు ,రాంభక్త ప్రభాకర్ నాయుడు, బాకి రమణారెడ్డి, అనపర్తి సూర్యప్రకాశ్‌రావు, కొండ్రు రామునురప్పడు, చెల్లూరి గౌరి నాయుడు, బోని సంబడరావు , వాడమొదల జగ్గారావు, జి. వి.రమణ, ఎం.శేము, గేదెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

గణితంను నేర్చుకోవడంలో మెలుకువలు ఎంతో అవసరం



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): విద్యార్థులు గణితంను నేర్చుకోవడంలో మెలుకువలు, చిట్కాలు పాటిస్తే అందరికీ గణితం సులభంగా అర్థం అవుతుందని గణిత వేద పండితుడు బొమ్మరిల్ల నాగేశ్వర రావు తెలిపారు.గురువారం మండలంలోని పెదబొండపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్‌ఔట జయరామిరెడ్డి ఆదేశాల మేరకు ఒకరోజు శిక్షణాకార్యక్రమాన్ని స్థానిక ప్రాథమిక పాటశాల (స్పెషల్) అధ్వర్యంలో నిర్వహించారు. ఉన్నత పాఠశాల హెచ్ ఎం ఇప్పిలి గౌరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బొమ్మరిల్ల నాగేశ్వరరావు రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు ఎంతగానో దోహదకరమని చెప్పారు .విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గణితంపై పాలు సందేహాలను నివృత్తి చేశారు. నేటిరోజుల్లో అందరూ గణితాన్ని ఎంతో ప్రేమిస్తున్నారన్నారు. వేదంలో గణిత శాస్త్రానికి ఉండే ప్రాధాన్యత వివరించారు. అయినను అంతా కలిసి ఘనంగా నర్చుకొందుము. ఈకార్యక్రమంలో ఎంఈఓ సూరిదేముడు, ఏఎంసి వైర్మన్ పప్పల శ్రీనివాస్,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మంతిని శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు రామలింగస్వామి, అమరాపు సూర్య నారాయణ, గొరజాన ప్రసాద్ ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
శుక్రవారం 19-8-2022

శ్రీ కృష్ణాష్టమి - గోకులాష్టమి ప్రత్యేకత

"కస్తూరీ తిలకం లలాటఫలకే వక్షఃస్థలే కౌస్తుభం, నాసాగ్రే నవమౌక్తికం కరతలే వేణుం కరే కంకణం, సర్వాంగే హరిచందనంచ కలయం కంఠేచ ముక్తావళీ, గోపస్త్రీ పరివేష్టితో విజయతే గోపాల చూడామణిః"

శ్రీకృష్ణుడు అంటే హిందూమతానికి, హిందూధర్మానికి అంతరాత్మ లాంటివాడు. కృష్ణుడు, రాముడు గుర్తురాకుండా హిందూమతం గుర్తుకురాదనే చెప్పవచ్చును. అంతేకాదు నవభారత నిర్మాణానికి మూలపురుషుడుగా శ్రీకృష్ణుడు భారతదేశ చరిత్రకే కథానాయకుడు. శ్రీ మహావిష్ణువు బ్రహ్మాండాన్ని ఉద్ధరించడానికి హిందూ ఇతిహాసాలలో ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణుడుగా జన్మించాడు. కృష్ణుడి జన్మాష్టమిని కృష్ణాష్టమి అని లేదా జన్మాష్టమి లేదా గోకులాష్టమి లేదా అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారు. శ్రీకృష్ణుడు దేవకి వసుదేవులకు దేవకి సంతానంగా ఎనిమిదో గర్భంలో జన్మించాడు.

శ్రీకృష్ణుని జనన కాల నిర్ణయం భాగవతం దశమస్కందం మూడవ ఆధ్యాయంలో శ్రీకృష్ణుడు జన్మించినప్పుడు ఆ రోజు 'ప్రజాపతి' నక్షత్రం ఉందని తెలుపుతున్నది. ప్రజాపతి నక్షత్రం అంటే రోహిణి నక్షత్రం. విష్ణు పురాణంలో మొదటి ఆశ్వాసం - 5 వ అంశం (శ్లోకం - 26) ఆధారంగా శ్రీ కృష్ణుడు శ్రావణ మాసంలో జన్మించాడనీ, అందులోనూ బహుళ పక్షంలో అష్టమి తిథి జరుగుతుండగా జన్మించడం జరిగిందని ఆధారంగా కనబడుతుంది. 'హరి వంశం' సంస్కృత మూలం తీసి చూసినట్లైతే 52 ఆశ్వాసంలో పైన చెప్పిన తిథి, వారం, నక్షత్రం అన్ని కుడా జ్యోతిష గణాంకం ప్రకారం సరిపోతుంది. భాగవతం ఆధారంగా చూస్తే అర్ధరాత్రి కాలంలో శ్రీకృష్ణుడి జననం జరిగిందని తెలుస్తుంది. నా పిహెచ్.డి సిద్ధాంత గ్రంథంలో కృష్ణుని జనన, మరణాల వివరాలను సహేతు బద్ధంగా, శాస్త్రీయమైన ఆధారాలతో ప్రస్తావించాను, ఆ వివరాలనే ఇక్కడ కొంత చూపిస్తున్నాను.

కృష్ణాష్టమి పండుగ విధానం:-

"వసుదేవ సుతం దేవం - కంస చాణూర మర్దనం
దేవకీ పరమానన్దం - కృష్ణం వందే జగద్గురుమ్"
"చేతవెన్న ముద్ద చెంగల్వపూదండ
బంగారు మొలతాడు పట్టుదట్టి
సందె తావీదులు సరిమువ్వ గజ్జెలు
చిన్ని కృష్ణ నిన్ను చేరికొలుతు"

కృష్ణాష్టమి నాడు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారు. శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ స్వామికి నైవేద్యం పెడతారు. ఉయాల కట్టి అందులో శ్రీకృష్ణ విగ్రహాల్ని పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, కీర్తనలు పాడతారు. పుర వీధుల్లో ఉట్టి కట్టి యువతరం పోటీపడి కొడతారు. అందుకే ఈ పండుగని 'ఉట్ల పండుగ' లేదా 'ఉట్ల తిరునాళ్ళు' అని ప్రాంతాల వారిగా పిలుస్తారు. భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతిని వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పింది. కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించింది.

దుష్టశిక్షణ.. శిష్ట రక్షణ... అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారు కృష్ణభగవానుడు. మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి ఆయన. మహా భాగవతం కథలను విన్నా... దృశ్యాలను తిలకించినా జీవితానికి సరిపడా విలువలెన్నో బోధపడతాయి. ఆ కావ్యం ఇప్పటి పరిస్థితులకు ఒక మార్గదర్శకంగా ఉండటం కృష్ణుడి మహోన్నత వ్యక్తిత్వానికి, ఆయన లీలలకు అద్దం పడుతోంది. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తున్నారు. వివిధ రూపాల్లో, సంప్రదాయాలతో భక్తి ప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంస్కృతి, సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తాయి.

కృష్ణాష్టమి రోజున ప్రతి ఇంటా బాలకృష్ణుని చిన్న చిన్న పాదాలు లోగిల్లలో వేసి కృష్ణుడు ఇంట్లోకి రావాలని భక్తులు కోరుకుంటారు. ఇంటి ముఖ ద్వారాలకు పచ్చని మావిడాకు తోరణాలు, వివిధ పూవులతో తోరణాలు కడతారు. కృష్ణుడి విగ్రహాన్ని తడి వస్త్రంతో శుభ్రం చేసి.. చందనం, కుంకుమలతో తిలకం దిద్దుతారు. కృష్ణుని విగ్రహాన్ని, పూజా మందిరాన్ని పూవులతో అలంకరిస్తారు. అక్షింతలు, ధూపదీపాలతో స్వామి వారిని పూజిస్తారు.

పూజాది క్రతువు పూర్తైన తర్వాత శ్రీకృష్ణ లీల ఘట్టాలని చదవాలని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. కృష్ణాష్టమి నాడు కేవలం భగవానుని పూజించడమే కాదు, అయనలోని కొన్ని మంచి లక్షణాలని అలవర్చుకోవాలి. ప్రతి విషయంలోనూ స్వార్థం, ఈర్ష్య, అసూయలను కొంతైన విడనాడి.. మానవజన్మకు సార్థకతని ఏర్పరచుకోవాలి. శ్రీకృష్ణుడు తన లీలల ద్వారా భక్తులకు జ్ఞానోపదేశం చేశాడు. ఆయన చేసిన అన్ని పనులలోను అర్థం పరమార్థం కనిపిస్తాయి. ధర్మ పరిరక్షణలో రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించాడు.

కాబట్టి కృష్ణాష్టమి రోజున కృష్ణుని భక్తి శ్రద్ధలతో పూజిస్తే సకల పాపాలు తొలగిపోతాయి. ధర్మార్థ కామ మోక్ష ప్రాప్తి కలుగుతాయని స్కాన్దపురాణం చెబుతుంది. ఆరోజు గోమాతకు గ్రాసం తినబెట్టి మూడు ప్రదక్షిణలు చేస్తే సకల కోరికలు తీరుతాయని భవిష్యత్ పురాణం చెబుతుంది. అంతే కాకుండా ఈ రోజు భీష్మాచార్యులను పూజిస్తే సకల పాపాలు తొలగుతాయని మహర్షులు చెప్పారు. సంతానం లేని వారు బాల కృష్ణుడిని సంతాన గోపాల మంత్రంతో పూజిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుంది.

అదే విధంగా వివాహం కానివారు, వివాహ ప్రయత్నాలు చేస్తున్న వారు రుక్మిణి కళ్యాణం పారాయణం చేయడం వల్ల వారికి వివాహ యోగం కలుగుతుంది. అలాగే శ్రీకృష్ణున్ని స్మరిస్తూ ఉంటే పరమాత్ముని కృప కలుగుతాయని భక్తులు నమ్ముతారు.

కార్మికశాఖా మంత్రుల సమావేశాలను నిరసిస్తూ ఆగస్టు 22న ఛలో కలెక్టరేట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు ప్రయోజనకరంగా నాలుగు లేబర్‌కోడ్స్‌గా మార్చి వాటిని అమలు చేసేందుకు ఆగస్టు 25, 26 తేదీల్లో తిరుపతి నగరంలో సమావేశాలు నిర్వహిస్తున్నది. లేబర్‌కోడ్స్ అమలుకు నిరసనగా ఆగస్టు 22న ఛలో కలెక్టరేట్, 23న కార్మిక పని ప్రదేశాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని విశాఖ జిల్లా అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపు నిచ్చాయి.

ఈ రోజు జగదాంబ సిఐటియు ఆఫీస్‌లో అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఈశ్వరరావు గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆగస్టు 22తేదీన ఉదయం 10గంటలకు జగదాంబ జంక్షన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించాలని ఈ ప్రదర్శనలో కార్మికవర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేతనాలు, పారిశ్రామిక సంబంధాలు మరియు వృత్తిపర భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్స్‌పై కేంద్రం సూచనలతో అనుబంధంగా రూల్స్‌ను ప్రతిపాదించింది. లేబర్‌కోడ్స్‌ను ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. పార్లమెంట్లో కనీసమైన చర్చ కూడా జరపలేదు. ప్రతిపక్షాలు తీవ్రమైన నిరసన ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన లేబర్‌కోడ్స్‌ను బలవంతంగా అమలు చేయాలని ప్రయత్నిస్తున్నది. అందులో భాగంగానే లేబర్‌కోడ్స్‌కు అనుబంధంగా రూల్స్‌ను రాష్ట్రాల చేత ఆమోదింపచేయాలని ఒత్తిడి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఒత్తిడితోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా హడావుడిగా లేబర్‌కోడ్స్‌కు రూల్స్‌ను ఆమోదించాలని చూస్తున్నది.

దేశవ్యాప్తంగా ఇప్పటికే కేంద్ర కార్మిక సంఘాలు లేబర్‌కోడ్స్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నాయి. బ్రిటీష్ కాలం నుండి కార్మికవర్గం పోరాడి సాధించుకున్న అనేక హక్కులను తొలగిస్తూ నేడు లేబర్‌కోడ్స్‌ను రూపొందించడం జరిగింది. రాజ్యాంగం అనుమతించిన సంఘ స్వేచ్ఛ, సమిష్టి బేరసారల హక్కు, సమ్మె హక్కులను దేశంలోని కార్మికవర్గం కోల్పోతున్నది. అనేక సంక్షేమ పథకాలు నామమాత్రం చేయబోతున్నారు. ఈపీఎఫ్, ఈఎస్ఐ పథకాలను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చర్చకు పెట్టకుండానే నోటిఫికేషన్ ద్వారా మార్చే అధికారం తీసుకున్నది. న్యూ పెన్షన్ స్కీమ్, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు వ్యాపారం ఇచ్చే విధంగా "కోడ్స్" రూపొందించింది. కార్మికుల పనిగంటలు, వారాంతపు సెలవులు తదితర పని పరిస్థితులతో పాటు పని ప్రదేశంలో భద్రత మరియు ఆరోగ్యాలకు సంబంధించిన నిబంధనలను నోటిఫికేషన్ ద్వారా నిలుపు చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు "కోడ్స్"ఇచ్చాయి. ప్రభుత్వ అనుమతి లేకుండానే మూసివేతలు, తొలగింపులు మరియు లే ఆఫ్‌లకు సంబంధించిన కార్మికుల సంఖ్యను నోటిఫికేషన్ ద్వారా ఎంతకైనా పెంచుకునే అవకాశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చాయి.

కార్మికశాఖ చట్టాలను అమలు జరిపి, ఉల్లంఘించే యజమానులపై చట్టబద్ధమైన చర్యలు తీసుకుని కార్మికులకు రక్షణ కల్పించేదిగా ఉండాల్సిన కార్మికశాఖను యజమానులకు కార్మికులకు మధ్య ఫెసిలిటేటర్‌గా మార్చివేయడం ద్వారా కార్మిక చట్టాల అమలు పర్యవేక్షించే వారు ఎవరూ మిగలరు. స్ప్రెడ్ ఓవర్‌ను పెంచడం ద్వారా కార్మికుల పనిగంటలు పెంచే అవకాశాన్ని యజమానులకు ఇచ్చినట్లయింది. కొత్త పరిశ్రమలకు కార్మిక చట్టాలు వర్తించకుండా అనేక రాయితీలిచ్చారు. కనీస వేతన నిర్వచనం మారిపోతున్నది. వేతన పెరుగుదల కలగా మిగిలిపోతున్నది. ఇప్పటికే పారిశ్రామిక ప్రమాదాలు చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. అన్యాయంగా కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. లేబర్‌కోడ్స్‌లో యజమానులపై శిక్షలను బాగా తగ్గించారు. దీని వల్ల ప్రమాదాలు మరింత పెరిగే అవకాశాలున్నాయి. లేబర్‌కోడ్స్ అమల్కెతే పారిశ్రామిక ప్రమాదాల్లో యజమానులకు ఏ బాధ్యత ఉండదు. కార్మికశాఖ పర్యవేక్షణ ఉండదు. కావున ఈ లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం తీర్మానించింది.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, బి.జగన్, ఎఐటియుసి జిల్లాఅధ్యక్షులు పడాల రమణ, ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి కె.ఈశ్వరరావు, వైఎస్ఆర్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మస్తానప్ప, సిఎఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు ఎన్.కనకారావు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి కె.మల్లయ్య, టిఎన్‌టియుసి నాయకులు ఎం.శ్రీకృష్ణా, పైడిరాజు, ఎఐసిటియు జిల్లా అధ్యక్షులు కె.శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును తక్షణమే పునరుద్ధరణ చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ సంక్షేమ బోర్డును తక్షణమే పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్ డి.ఓ కార్యాలయంలో ఏ వో గంగాధర్ కు ఆంధ్రప్రదేశ్ భవననిర్మాణ కార్మికసంఘం ఆధ్వర్యంలో గురువారంవినతిపత్రం సమర్పించారు.ఈసందర్భంగా సంఘం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కోన.లక్ష్మణ, అనకాపల్లి ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వై.ఎన్ భద్రం మాట్లాడుతూగత మూడు సంవత్సరముల నుండి ఇప్పటివరకు సుమారు 35 వేల పైచిలుకు క్లెయిములు పెండింగ్ లో ఉండట వలన కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు , కనుక పెండింగులో ఉన్న క్లెయిములకు సంబంధించిన నిధులను వెంటనే మంజూరు చేయాలని మా సంక్షేమం కోసం మా వద్ద నుండి సభ్యత్వ రూపంలోనూ యజమాని నుండి సెస్సు పేరుతో వసూలు చేయబడిన కోట్ల రూపాయలను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు పెట్టాలని ఉన్నత న్యాయస్థానాల ఆదేశాలు ఉన్నప్పటికీ చట్టాలను ఉల్లంఘించి ఆ నిధులను ప్రభుత్వం ఇతర ప్రయోజనాలకు వాడుకొని కార్మికులకు అన్యాయం చేస్తూ ఉంది ,భవన నిర్మాణ రంగ కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇసుక కొరత వల్ల కరోనా లాక్ డౌన్ కారణంగా పనులు లేకపోవడం ఆర్థిక ఇబ్బందులతో అనేక కుటుంబాలు వీధుల పాలయ్యాయి అంతేకాకుండా ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడడం దురదృష్టకరం ఆనాడు నేను ఉన్నాను నేను విన్నాను అన్న ముఖ్యమంత్రి గతమూడేళ్లుగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం చేసింది శూన్యం మా నిధులు మాకు ఖర్చు పెట్టకుండా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఖరిని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం..ఏఐటీయుసీ తీవ్రంగా ఖండిస్తోంది, అత్త సొమ్ము అల్లుడు దానం లాగా, మా సంక్షేమ బోర్డు నిధిల మీద మీ పెత్తనం ఏమిటి అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం ,రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు నుండి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్. మరియు ఇతర కార్పొరేషన్లు పేరుతో దొడ్డిదారిన మళ్లించుకున్న నిధులను వెంటనే బోర్డు నందు జమ చేయాలని కరోనాకాలంలో ప్రత్యేకంగా భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినా 150 కోట్లు ఎక్కడ ఉన్నాయో ప్రభుత్వ స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. సహజ సంపద అయిన ఇసుకను కూడా సామాన్య ప్రజలకు అందుబాటులో చేయడం మరోపక్క స్టీలు సిమెంటు రేట్లు విచ్చలవిడిగా పెరగడంతో సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇల్లు నిర్మించాలంటేనే గుండె జల్లుమంటుందని ఫలితంగా నిర్మాణరంగం కుదిలైందని అన్నారు.

ఉమ్మడి రాష్ట్ర విభజన సందర్భంలో తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుకి రావలసిన 600 కోట్లు నిధులను పై గా తెలంగాణ నుంచి రాబట్టకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనీ కీ చేతకాక చేతులు ముడిచికొని చోద్యం చూడడం సిగ్గుచేటు రాష్ట్రంలో 25 లక్షల మంది భవన్ నిర్మాణ కార్మికులు ప్రత్యక్షంగా మరొక 25 లక్షల మంది పరోక్షంగా ఈ రంగంపై ఆధారపడి బతుకుతుంటే 50 లక్షల మంది సంక్షేమాన్ని గాలికి వదిలి ఈ రంగం కార్మికులపై తీరవ నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వివరంగా ఖండిస్తున్నాం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం చర్చించి సమస్యలు పరిష్కారం చేయడం ముఖ్యమంత్రి గారికి, కార్మిక శాఖ మంత్రి కి లేబర్ డిపార్ట్మెంట్ అధికారి యంత్రంగానికి ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో ఒక్కరోజు కూడా కాళీ లేదా అని ప్రశ్నిస్తా ఉన్నాం

ఇతర రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రంలోను. ప్రభుత్వ స్కీమ్ లు పథకాలతో సంబంధం లేకుండా కార్మిక సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలు చేసి పెండింగులో ఉన్న క్లైమ్ ములు పరిష్కరించి నిధులు మంజూరు చేయాలని 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు ఐదు వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని నూతనంగా సంక్షేమ కార్డుల కొరకు అప్లై చేసుకున్న కార్మికులకు వెంటనే సంక్షేమ కార్డులు మంజూరుచేయాలని , సంక్షేమ బోర్డును సక్రమంగా నడిపించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో ఎమ్.రామారావు,అలం.శంకర్, మద్దాల.రాము,పిన్నింటి.రాజు, పి.విజయ్ కుమార్, వి రామచంద్రరావు , తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

గాజువాక, (విశాఖ సమాచారమ్): స్థానిక కూర్మన్నపాలెంలో గల రవీంద్ర భారతి పాఠ శాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నార్త్ ఆంధ్ర జోనల్ ఇంఛార్జి వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ అంతరించి పోతున్న సంస్కృతి సాంప్రదాయాలను వెలికి తీసే ప్రయత్నం లో మన పండగల యొక్క విశిష్టతను తెలియపర చాలని దాని వల్ల విద్యార్థులకు వాని పై అవగాహన కలుగుతుందని తెలియజేశారు. అనంతరం నార్త్ ఆంధ్ర అసిస్టెంట్ జోనల్ ఇంఛార్జి .జగదీష్ మాట్లాడుతూ మన భారతదేశం లో జరుపుకునే పండగల యొక్క గొప్పతనం చాటి చెప్పటం లో రవీంద్రభారతి విద్యాసంస్థలు ఎప్పుడూ ముందుంటాయి అని తెలియజేశారు.విద్యార్థులు బాల కృష్ణులు మరియు గోపికల వేషధారణలతో పలువురిని ఆకట్టు కున్నారు.పాఠ శాల ఆవరణలో చిన్ని కృష్ణునికి ఉయ్యాల మహోత్సవం అంగరంగ వైభవం గా చేశారు.అనంతరం ఉట్టి మహోత్సవం మరియు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అబ్బుర పరిచాయి.ఈ కార్యక్రమంలో నార్త్ ఆంధ్ర విశాఖ డి .జి.ఎం రమ్య ,వైజాగ్ రూరల్ డివిజనల్ డీన్.మాధవి పాత్రో,పాఠ శాల ప్రిన్సిపల్ .సంధ్య రాణి , విద్యార్థిని విద్యార్థులకు తల్లి దండ్రులు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాలపై ఉక్కుపాదం మోపాలి

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక నియోజకవర్గం లో పెద్ద గంట్యాడ మండలంలో 274 సర్వే నెంబర్ జరుగుతున్న భూకబ్జాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పెద్ద గంట్యాడ మండల తాసిల్దార్ కి టిడిపి సీనియర్ వినతి పత్రం వినతి పత్రం అందజేశారు.

గాజువాక జోనల్ పరిధిలో 65వ వార్డ్ సర్వే నెంబర్ 274లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండతో విచ్చలవిడిగా జరుగుతున్న భూకబ్జాలపై ఉక్కు పాదం మోపాలని ప్రభుత్వ భూములు పరిరక్షించాలని భూకబ్జాలకు పాల్పడుతున్న కబ్జారాయులపై ల్యాండ్ గ్రాఫిక్ కేసులు పెట్టాలని గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ గురువారం డిమాండ్ చేశారు. జీవీఎంసీ 65 వార్డ్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెదగంట్యాడ మండల తాసిల్దార్ కలిసి వినతిపత్ర నీ అందజేశారు. అక్రమ దారులపై చర్యలు తీసుకోకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహా నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రట్టి వాసు ప్రధాన కార్యదర్శి కర్రీ కృష్ణ తెలుగు యువత జిల్లా నాయకులు దేవులపల్లి శ్రావణ్, వార్డు తెలుగు యువత నాయకులు అధ్యక్షులు అప్పలరాజు ,తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామేష్, గాజువాక నియోజకవర్గం తెలుగు మహిళ నాయకురాలు రట్ట జయమ్మ, రట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో అన్న సమారాధన

గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 65వ వార్డు అశోక్ నగర్ లో గల శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ అన్న సమారాధనను శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్, 76వ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ రమణ విచ్చేసి ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న సమారాధన ప్రారంభించిన దొడ్డి రమణ మాట్లాడుతూ అమ్మ దయ అన్ని ఉన్నట్లేనని కులమత రాజకీయాలకు అతీతంగా ఈ ఆలయాన్ని నిర్మించి, ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలు నిర్వహించడం ఆనందాయకంగా ఉందని అలాగే ఈ గుడికి రహదారి సరిగా లేనందువలన రహదారిని నిర్మించి చుట్టుపక్కల మొక్కలు పెంచడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే అని ఒరే మని ఆయన స్పందిస్తూ హామీ ఇచ్చినట్లు తెలియపరిచారు. ఈ కార్యక్రమం త్వరలో నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బస వెంకటస్వామి, ఆచారి, ఆనందు, కాశీ విశ్వేశ్వరరావు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాల్చిన మొక్కజొన్న తిన్న వెంటనే నీళ్లు తాగకూడదు

వర్షాకాలం సరదాగా ఉంటుంది. ముఖ్యంగా వర్షాకాలంలో కమర్లు ఎక్కువగా ఉంటాయి. వర్షానికి బయట పొలేక ఇంట్లో ఉండే వారికి మంచి కాలక్షేపం. ఆ కాలక్షేపానికి తోడు మంచి కాఫీతో పాటు, బజ్జి, బోండా స్పైసీ ఫుడ్ తినాలనే కోరిక కూడా చాలా మందిలో ఉంటుంది. అయిల్ ఫుడ్స్ మరియు వేడి ఆహారాలు సహజంగా ఆలోచించబడతాయి. వీటిలో వేడి మొక్కజొన్న ఒకటి. అవును, వర్షాలం ప్రారంభమైతే, వీధిలో కాల్చిన మొక్కజొన్నలు ఉంటాయి. ప్రజలు కొనడం కూడా మామూలే.

మనం చూసినట్లుగా, వర్షాకాలంలో, వేడి మొక్కజొన్నలో వెన్న మరియు మసాలా వస్తువులను కలుపుతారు. చాలా మంది మొక్కజొన్నను పాప్‌లో కాల్చి తింటారు. ఈ మొక్కజొన్న వీటికి ఎంత రుచిగా ఉంటుందో, మొక్కజొన్న ఆరోగ్యానికి కూడా చాలా మంచి ఆహారం. ఆరోగ్యానికి మంచిది. కానీ, మొక్కజొన్న తిన్న తర్వాత నీళ్లు తాగితే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని మీకు తెలుసా? ఈ విషయం చాలా మందికి తెలియదు. అవును, మీరు ఊ ఏ రకమైన మొక్కజొన్న అయినా, మసాలా లేదా గ్రిల్ చేసినా మీ ఆరోగ్యపై ప్రభావితం చేయవచ్చు.

ఎందుకంటే మొక్కజొన్న తినడం మరియు నీరు త్రాగడం జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది. మొక్కజొన్న తిన్న తర్వాత నీరు త్రాగడానికి తగిన దూరం పాటించాలి. ఎందుకంటే మొక్కజొన్నలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. తిన్న వెంటనే నీళ్లు తాగితే పీచు జీర్ణం కాదు.

మొక్కజొన్న జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. ఇది మీ జీర్ణవ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. మొక్కజొన్న తిన్న వెంటనే నీళ్లు తాగడం వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి. ఇది కడుపులో గ్యాస్‌ను కూడా కలిగిస్తుంది మరియు వాంతులు మరియు తలనొప్పిని కలిగిస్తుంది. మొక్కజొన్న తిని నీళ్లు తాగితే కచ్చితంగా ఇలాంటి అనుభవం అందరికీ వస్తుందని డాక్టర్ కూడా చెప్పారు. కాబట్టి మొక్కజొన్న తినే ముందు, నీళ్లు తాగే ముందు మేల్కొని ఉండడం మంచిది.

నీళ్లు తాగాల్సి వస్తే ఇలా చేయండి! సింపుల్ గా చెప్పాలంటే మొక్కజొన్న తిని నీళ్లు తాగితే చాలా పెట్ట సమస్యలు వస్తాయి. ఇలాంటి సమస్యలకు దూరంగా ఉండాలంటే తాగునీళ్ల జోలికి వెళ్లకండి. మరి నీళ్లు తాగాల్సి వస్తే మొక్కజొన్న తిన్న 45 నిమిషాల ముందు లేదా 45 నిమిషాల తర్వాత నీళ్లు తాగడం మంచిది. ఎందుకంటే మొక్కజొన్న తక్కువ మొత్తంలో జీర్ణమవుతుంది, కాబట్టి 45 నిమిషాల తర్వాత మీరు మొక్కజొన్న తినవచ్చు.

మొక్కజొన్నతో నిమ్మకాయ కలపండి! మొక్కజొన్నలో నిమ్మరసం కలుపుకుని తింటే జీర్ణక్రియ సమస్య పోతుంది. అవును, జీర్ణక్రియను సులభతరం చేసే శక్తి నిమ్మకాయకు ఉంది. నిమ్మరసం జీర్ణక్రియ ప్రక్రియను సాఫీగా మరియు సమర్థవంతంగా చేస్తుంది. కాబట్టి నిమ్మకాయను ఉపయోగించడం మంచిది. రుచికి కొద్దిగా స్పైసీ మసాలా వాడితే బాగుంటుంది.

మొక్కజొన్న తినేటప్పుడు, ఎల్లప్పుడూ తాజాగా ఉండేలా చూసుకోండి. ఎందుకంటే మొక్కజొన్నల్లో బ్యాక్టీరియా త్వరగా ఏర్పడుతుంది. త్వరగా పాడవుతుంది కాబట్టి తాజా మొక్కజొన్నను ఎంచుకోండి. మీరు దాని షెల్ తొలగించిన మొక్కజొన్న వద్దు. ఎందుకంటే తొక్క తీస్తే త్వరగా పాడైపోతుంది. అలాగే, ఇదివరకే నూరిన మొక్కజొన్న తినకండి, అది మీ ఆరోగ్యాన్ని కూడా పాడు చేస్తుంది. కాబట్టి కళ్ల ముందు వేయించిన మొక్కజొన్న తినడం ఆరోగ్యానికి మంచిది.

మొక్కజొన్న తినడం ఆరోగ్యానికి మంచిది. మొక్కజొన్నలో ఫైబర్ పుష్కలంగా ఉండే కార్బోహైడ్రేట్లు ఉంటాయి. దీన్ని ఆహారంలో తీసుకోవడం అలవాటు చేసుకోవడం మంచిది. ఇందులో పీచు పదార్థం ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. పేగుల చికాకును తగ్గిస్తుంది. పెద్దప్రేగు క్యాన్సర్ పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారిస్తుంది. రక్తహీనతతో బాధపడేవారు క్రమం తప్పకుండా మొక్కజొన్న తింటే ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. మొక్కజొన్న నూనెలోని ఒమేగా 3 చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఒమేగా 3 రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండెపోటు మరియు స్ట్రోక్ సమస్యను దూరం చేయడంతో పాటు, మొక్కజొన్నలోని కార్బోహైడ్రేట్లు శరీరానికి ఎక్కువ శక్తిని అందిస్తాయి. మెదడు మరియు నాడీ వ్యవస్థ మెదడు మరియు నాడీ వ్యవస్థ సజావుగా పనిచేసేలా చేస్తుంది. మొక్కజొన్నలో విటమిన్ సి మరియు కెరోటినాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి.

సైనసైటిస్‌తో బాధపడుతున్నారా..

ఈ రోజుల్లో సైనస్ సాధారణ సమస్యగా మారింది. సైనస్ వల్ల కలిగే ఇబ్బంది అంతా ఇంతా కాదు. భరించలేని తలనొప్పి, ముక్కు కారుతూ ఉండటం, గొంతు నొప్పి, ముక్కు కారడం, ముక్కుదిబ్బడ, ముక్కుతో పాటు కళ్ల కిందిభాగంలో గుంజుతున్నట్టు ఉండటం, తుమ్ములు హింసిస్తూ ఉంటాయి. ఇది పెద్దే బాధ దీన్ని భరించేవారికే తెలుస్తుంది. వర్షాకాలంలో సైనస్ సమస్య ఇంకా ఎక్కువగా ఉంటుంది. ఈ కాలంలో సైనస్ ఇన్ఫెక్షన్‌ను నిర్లక్ష్యం చేస్తే.. బ్రెయిన్ ఫీవర్‌కు దారి తీసే ప్రమాదం ఉంది. సైనస్‌తో బాధపడేవారు.. ఈ సమస్యను వదిలించుకోవడానికి ఎన్నో ముందులు వాడుతూ ఉంటారు, ఆఖరికి సర్జరీకి కూడా సిద్ధపడతారు.

సైనస్ అంటే ఏమిటి..? ముఖంలో కళ్ల దగ్గర, ముక్కు పక్క భాగంలో ఎముకలలో ఉండే సన్నని గాలితో నిండే ప్రదేశాన్ని సైనస్ అంటారు. ఇందులో మెత్తటి పొర ఉంటుంది. మ్యూకస్ మెంబ్రేయిన్ పలుచని ద్రవపదార్థాన్ని తయారు చేస్తుంది. ఊపిరి పీల్చుకున్నపుడు.. శరీరంలోకి పీల్చుకున్న గాలికి సరయిన ఉష్ణోగ్రత, తేమను కల్పిస్తుంది. ఈ భాగం ఇన్‌ఫెక్షన్ల మూలంగా వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. సైనస్‌లో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మాయిడల్, మ్యాగిలరీ, స్ఫినాయిడల్ అనే రకాలు ఉంటాయి.

సైనసైటిస్‌కు కారణాలు.. సైనసైటిస్ సమస్యకు చాలా కారణాలు ఉంటాయి. బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్, వైరస్, ఫంగస్ ఇన్‌ఫెక్షన్లు, ఊరితత్వ శ్వాసకోశ వ్యాధులు, ముక్కులో ఎముక పెరుగుదల, అలర్జీ, పొగ, వాతావరణ కాలుష్యం, అకస్మాత్తుగా వాతావరణ మార్పులు, గాలిలో తేమ ఎక్కువగా ఉండటం, స్విమ్మింగ్ చేయడం, జలుబు, గొంతునొప్పి, పిప్పి పన్ను, టాన్సిల్స్ వాపు, రోగనిరోధక శక్తి తగ్గడవం వల్ల సైనసైటిస్ వచ్చే అవకాశం ఉంది.

లక్షణాలు.. తలనొప్పి, తలంతా బరువుగా ఉండుట, ముఖంలో వాపు, సైనస్ భాగంలోనొప్పి, ముక్కు దిబ్బడ, ముక్కు దురద, నీరు కారడం, గొంతులోకి ద్రవాలు కారడం, దగ్గు, జలుబు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

ఇన్ఫెక్షన్లు, అలర్జీలు సైనస్‌లలో ఒత్తిడిని కలిగిస్తాయి. ప్రతి రెండు, మూడు గంటల తర్వాత ముక్కును క్లియర్ చేసుకుంటే.. సైనసైటిస్ లక్షణాలను తగ్గించవచ్చు. కొన్ని సింపుల్ టిప్స్ పాటిస్తే సైనస్ సమస్యకు చాలా వరకు ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. సులభమైన చిట్కాలతో సైనస్ లక్షణాలు తగ్గించవచ్చు. అవేంటో చూసేయండి.

నాసల్ స్ప్రే.. సెలైన్‌ను పీల్చిస్తే.. ముక్కు రంధ్రాలు క్లియర్ అవుతాయని వెల్లడించింది. నీటిలో కొంచెం ఉప్పు, బేకింగ్ సోడా వేసి, దాన్ని వానన మూసినా బాక్ అయిన ముక్కు క్లియర్ అవుతుంది. మీరు ఈ సిటిని స్ప్రే బాటిల్‌లో వేసి ముక్కులో స్ప్రే కూడా చేసుకోవచ్చు. మీరు రోజు రెండు మూడు సార్లు ఇలా చేస్తే.. సైనస్ నొప్పి నుంచి రిలీఫ్ ఉంటుంది.

ఆవిరి పడితే సైనస్ నొప్పి తగ్గుతుందని NCBI నివేదిక పేర్కొంది. ఇది చాలా పాత టెక్నిక్ అయినా, ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. ఆవిరి పడితే.. ముక్కు భాగాలు తెరుచుకుంటాయి, దీనివల్ల సైనస్ ఒత్తిడి తగ్గుతుంది. ఆవిరి పట్టడానికి, ఒక గిన్నెలో నీటిని మరిగించండి. వాటిని పెద్ద గిన్నెలో పోసి, మీ తలపై టవల్ వేసుకుని.. ఆవిరి పీల్చండి.

నీరు ఎక్కువగా తాగండి.. మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం మంచిది. సైనసను తొలగించాలనుకుంటే ఎక్కువ నీరు తాగాలి. సైనస్ నొప్పిని తగ్గించడానికి గోరువెచ్చని నీరు తాగితే మంచి. గోరువెచ్చని నీరు మీకు రిలీఫ్ ఇస్తాయి. ఫ్రూట్ జ్యూస్‌లు, కాఫీ, టీ కూడా తాగొచ్చు.

విశ్రాంతి తీసుకోండి.. సైనస్ సమస్య ఇబ్బంది పెడుతుంటే.. విశ్రాంతి తీసుకుంటే మంచిది. ఒత్తిడి నుంచి దూరంగా ఉండాలి. సైనస్ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్నప్పుడు, త్వరగా కోలుకోవడానికి బెస్ట్ ఆప్షన్.. విశ్రాంతి తీసుకోవడం. ప్రశాంతంగా నిద్రపోయినా త్వరగా కోలుకుంటారు.

ఇలా చేస్తే రిలీఫ్ ఉంటుంది.. సైనస్ నొప్పి ఎక్కువగా ఉంటే.. గోరువెచ్చని నీటిలో టవల్ ముంచి.. ముక్కు, బగ్గల దగ్గర ఉంచండి. ఇలా చేస్తే వెంటనే రిలీఫ్ ఇస్తుంది. సైనసైటిస్ నొప్పి, ఒత్తిడిని తగ్గించడానికి ఇది ఎఫెక్టివ్ హోం రెమెడీ.

ఎసెన్షియల్ ఆయిల్స్.. సైనస్ నొప్పిని తగ్గించడానికి ఎసెన్షియల్ ఆయిల్స్ సహాయపడతాయి. పెప్పర్‌మెంట్ ఆయిల్, సైనస్ లక్షణాల నుంచి రిలీఫ్ ఇవ్వడానికి సహాయపడుతుంది. మీరు వెచ్చని నీటిలో కొన్ని చుక్కల పెప్పర్‌మెంట్ ఆయిల్ వేసి.. దాని ఆవిరి పీల్చండి. ఈ రెమెడీ పాటించే ముందు డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

వర్షాకాలంలో ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉండండి

వర్షాకాలంలో అనారోగ్య సమస్యలు ఎక్కువగా వస్తాయి. ఎన్నో రకాల ఇన్ఫెక్షన్స్ డిసార్డర్స్ వంటివి చాలా మందిలో కనబడతాయి. దీనికి గల ముఖ్యకారణం ఏంటంటే వాతావరణంలో మార్పు. అదే విధంగా హ్యుమిడిటీ పెరగడం, నీళ్ళు నిల్వ ఉండిపోవడం, దోమలు ఎక్కువగా ఉండటం వంటి వాటి వల్ల కూడా సమస్యలు కలుగుతూ ఉంటాయి. ముఖ్యంగా చెప్పాలంటే వర్షాకాలంలో గాలి, నీటి ద్వారా ఎక్కువగా ఇన్ఫెక్షన్స్ సోకుతాయి.

వానాకాలంలో ఎదుర్కొనే ఇబ్బందుల్లో డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ వంటివి ఎంతో కామన్‌గా వస్తాయి. అందుకని తరుచూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. సైగా ఇష్టం వచ్చినట్లు ఆహారాన్ని తీసుకోవడం మంచిది కాదు. పొష్టికాహారం తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేసే వంటి పద్ధతులను అనుసరించడం చాలా అవసరం.

వర్షాకాలంలో తరచుగా ఎదుర్కొనే సమస్యల్లో డయేరియా, డెంగ్యూ, జ్వరం కామన్‌గా వస్తాయి. దాంతో పాటుగా టైఫాయిడ్ వైరల్ జ్వరాలు కూడా ఎక్కువ మందిలో కనబడుతుంటాయి. ఎక్కువగా వానాకాలంలో గాలి ద్వారా నీటి ద్వారా ఇన్ఫెక్షన్లు సోకుతాయని డాక్టర్స్ అంటున్నారు. అయితే వానాకాలంలో ఎక్కువ గట్టి సంబంధించిన సమస్యలు చాలా కామన్‌గా వస్తాయి.

వానతో నీటి నాణ్యతపై ప్రభావం పడుతుంది. అయితే ఈ మూలన ఏమవుతుందంటే కడుపు నొప్పి, జ్వరం, నీళ్ల విరేచనాలు, వాంతులు వంటివి తరచుగా వస్తాయి. మరీ ముఖ్యంగా ఇటువంటి లక్షణాలు పిల్లల్లో ఎక్కువగా కనబడతాయి. పెద్దల్లో కూడా ఇవి రావొచ్చు. అయితే ఈ సమస్యలు ఎందుకు వస్తాయంటే హైజీన్‌గా లేక పోవడం, ఆహారపు అలవాట్లు. వీటి వల్ల వానాకాలంలో ఎక్కువగా వస్తుందని... చాలా మంది ఈ సమస్య తో బాధ పడుతూ ఉంటారు.

అందుకనే పీలైనంత వరకూ ఆహారపు అలవాట్లు మార్చుకోవడం మంచి ఆహారాన్ని మాత్రమే తీసుకోవడం, హైజీన్‌గా ఉండటం వంటివి చాలా ముఖ్యం. చాలా మంది ఆరోగ్యం విషయంలో లైట్ తీసుకుంటారు. కానీ అలా చెయ్యకుండా ఆరోగ్యం పైన దృష్టి పెట్టాలి. అలాగే వానాకాలంలో సాధారణంగా వచ్చే సమస్యల్లో వైరల్ హెపటైటిస్ కూడా ఒకటి. చాలా మంది ప్రజలు ఈ సమస్యతో బాధపడుతారు. ఇది ఓరల్ కంటామినేషన్ ద్వారా వస్తుంది ఇది సరైన శానిటేషన్ లేకపోవడం వల్ల కలుగుతుంది. అలాగే హైజీన్‌గా లేకపోవడం వలన కూడా ఈ సమస్య రావచ్చు.

తాగేనీళ్లు శుభ్రంగా లేకపోవడం, ఇతర కారణాల వల్ల ఈ వైరల్ హెపటైటిస్ అనేది వ్యాపిస్తుంది. అయితే దీని మూలంగా జ్వరం ఎక్కువ రాదండం. హెపటైటిస్ ఏ హెపటైటిస్ ఈ సమస్యలు కలగడం జరుగుతూ ఉంటాయి. జ్వరం, వాంతులు, జాండిస్ సమస్యతో చాలామంది ఈ వర్షాకాలంలో ఇబ్బంది పడతారని . అదే విధంగా గ్యాస్ట్రో ఇంటెస్టినల్ సమస్యలతో కూడా చాలా మంది సతమతమవుతారు. ఈ గ్యాస్ట్రో ఇంటెస్టినల్ సమస్యలు వైరస్ బ్యాక్టీరియా, పారసైట్స్ మైక్రో ఆర్గానిజమ్స్ ద్వారా వస్తాయని. వీటిని అక్యూట్ లేదా క్రానిక్ డిసీజెస్ అని క్లాసిఫైడ్ చేయడం జరిగింది.

ఈ క్రానిక్ ఎంటెరిక్ డిసీజెస్‌ని ఇన్ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ అని కూడా అంటారు. అయితే ఈ సమస్యల వస్తే ఏమవుతుందంటే ఇది దీర్ఘకాలికంగా ఇంఫ్లేమేషన్‌ని కలిగిస్తుంది అలానే డైజెస్టివ్ ట్రాక్ట్ సమస్య కలుగుతుంది. ఈ Chronic enteric disease సమస్య యొక్క లక్షణాలు చూస్తే.. చాలా నెలల పాటు వరకు ఈ లక్షణాలు ఉంటాయి కొన్ని సార్లు సంవత్సరం వరకు కూడా ఉండొచ్చు. అదే ఏక్యూట్ గ్యాస్ట్రోఎంట్రాలజ లక్షణాలు అయితే మూడు నుండి ఐదు రోజులు ఉంటాయి పీటి యొక్క లక్షణాలు ఒకేలా ఉంటాయి. కడుపు నొప్పి రావడం, విరేచనాలు అవ్వడం, మోషన్ వెళ్ళినప్పుడు రక్తం రావడం వంటివి. అయితే ఈ లక్షణాలు ఉన్నట్లయితే కొలనోస్కోపీ ఎగ్జామినేషన్ అవసరమవుతుంది దీనితో సమస్య తెలుసుకోవడం జరుగుతుంది.

అలానే మరి కొన్ని ఎంటరిక్ డిసీజెస్ ఉన్నాయి. ఇవి గ్యాస్ట్రో ఇంటెస్టినల్ ట్రాక్ట్ పైన ప్రభావం చూపిస్తాయి ఈ సమస్య కలిగిందంటే అనీమియా, విరోచనాలు వంటి లక్షణాలు ఉంటాయి. అయితే ఈ లక్షణాలు ఉన్నట్లయితే ఎండోస్కోపీ అవసరమవుతుంది. ఎండోస్కోపీ ద్వారా సమస్య తెలుసుకో వచ్చు ఈ సమస్య నుంచి బయట పడాలంటే యాంటీ బయాటిక్స్ ని ఎక్కువ కాలం వాడాల్సి ఉంటుంది. ఇలా యాంటీ బయాటిక్స్ ద్వారా రికవరీ అవడానికి అవుతుంది.

ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలంటే ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి..?

మరిగించిన నీరు మాత్రమే : ఇటువంటి సమస్యలు కలగకుండా ఉండాలంటే మరిగించిన నీటిని తాగాలి. దానితో ఆరోగ్య సమస్యల బారిన పడకుండా ఉండొచ్చు. అలాగే వంట చేసేటప్పుడు మరిగించిన నీళ్లు కానీ ప్యూరిపై చేసిన నీళ్లను కానీ తీసుకోవాలి. అప్పుడు ఎటువంటి జబ్బులు బారిన పడకుండా జాగ్రత్తగా ఉండొచ్చు. అలానే మంచిగా నిద్రపోవడం శరీరానికి సరిపడా నీళ్ళు తీసుకోవడం, ఒత్తిడి లేకుండా ఉండటం పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం కూడా ఎంతో ముఖ్యం.

హైజీన్‌గా ఉండడం : ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడం ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇళ్లల్లో నీళ్ళు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. పాత బెర్లు వంటి వాటిలో నీరు ఉండి పోతూ ఉంటుంది అందుకని వర్షాకాలంలో చెత్తా చెదారాన్ని తీసి పడేయాలి. ఇలా జాగ్రత్తగా ఉంటే మంచిది. లేదంటే అనవసరంగా చిన్నచిన్న సమస్యలు కలిగే అవకాశం ఉంది.

ఆహారాన్ని స్టోర్ : ఎప్పుడు కూడా తినే ఆహార పదార్థాల మీద మూత లేకుండా పదిలేయకండి. మూత లేకుండా ఆహారాన్ని పదిలేయడం వల్ల ఈగలు వంటివి చేరుతాయి. వీటి వల్ల సమస్యలు వస్తాయి. అందుకని వండిన ఆహారాన్ని జాగ్రత్తగా మూత పెట్టి స్టోర్ చేసుకోండి.

తినే ముందు చేతులు కడగడం: మనం రోజూ ఎన్నో పనులు చేస్తూ ఉంటాం. సైగా బయటకి వెళ్లి కూడా వస్తూ ఉంటాం. దీని వల్ల చేతులకి క్రిములవి ఉంటాయి. అందుకని ఆహారం తీసుకునేటప్పుడు సబ్బుతో చేతులు రెగ్యులర్‌గా కడుక్కుని ఆహారం తింటే అప్పుడు క్రిములు లేకుండా ఉంటాయి.

ఫ్రై ఫుడ్‌కి దూరంగా : వర్షాకాలంలో వీలైనంత వరకూ ఫ్రై ఫుడ్‌కి దూరంగా ఉండటం మంచిది. వాడేసిన నూనెలో ఆహార పదార్థాలను తయారు చేస్తూ ఉంటారు. కాబట్టి వాటిని తీసుకోవద్దు. చాట్ పానీపూరిలో నీటిని వాడతారు. అవి మంచి నీళ్ల అవ్వకపోవచ్చు. కాబట్టి ఈ విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. దాంతో పాటుగా సరైన సమయానికి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోండి.

పచ్చి ఆహారం తీసుకోక పోవడం లాంటివి చేయాలి. వీలైనంత వరకూ వేడి ఆహారాన్ని ఏ ప్రదేశంలోనైనా సంభవించవచ్చు.

మైగ్రేన్ తలనొప్పి మైగ్రేన్ ఎడమ వైపున ఒక మోస్తరు నుండి తీవ్రమైన తలనొప్పికి కారణమవుతుంది. మైగ్రేన్ తలనొప్పి ఒక వైపు వివరీతంగా ఉండవచ్చు. నొప్పి కన్ను లేదా టెంపుల్ చుట్టూ ప్రారంభమవుతుంది. తరువాత తల అంతటా వ్యాపిస్తుంది. మైగ్రేన్ యొక్క కొన్ని ఇతర లక్షణాలు: దృష్టిలో మార్పులు, వికారం

ఎడమ వైపు తల నొప్పిగా ఉందా..

ప్రపంచవ్యాప్తంగా 50% మందికి తలనొప్పి రుగ్మత ఉంది. కొన్ని తలనొప్పులు చిన్నవిగా ఉంటాయి. అవి వంటింటి చిట్కాలతో తొలగిపోతాయి. కానీ కొన్ని మరింత తీవ్రంగా ఉంటాయి. అలాంటి వాటికి వైద్య సంరక్షణ అవసరమవుతుంది. అస్పష్టమైన దృష్టి, వికారం లేదా ఆందోళన కలిగించే ఏదైనా ఇతర లక్షణాలతో తలనొప్పి సంభవిస్తే, వైద్యుల సలహా అవసరం. ఒక వ్యక్తికి అకస్మాత్తుగా, తీవ్రమైన తలనొప్పి మరియు శరీరం యొక్క ఒక వైపు బలహీనత లేదా గందరగోళం ఉంటే, వారికి అత్యవసర సంరక్షణ అవసరం.

తలనొప్పి పలు రకాలుగా ఉంటుంది. ఎడమ, కుడి వైపు నొప్పిగా ఉండటం. చెవుల వెనక భాగంలో నొప్పి, పైన, నుదురు, కనుబొమ్మల పద్ద ఇలా చాలా రకాలుగా తలనొప్పి వస్తుంది. ఎలాంటి తలనొప్పితో బాధపడుతున్నారు.. వాటికి కారణాలు ఏమిటన్నదానిపై పరిమ్కారం ఆధారపడి ఉంటుంది.

రకరకాల తలనొప్పి అనేక రకాల తలనొప్పులు పార్శ్వపు నొప్పి మరియు క్లస్టర్ తలనొప్పితో సహా ఎడమ వైపున నొప్పిని కలిగిస్తాయి. సాధారణంగా, వైద్యులు తలనొప్పిని ప్రైమరీ, సెకండరీగా వర్గీకరిస్తారు. ప్రైమరీ తలనొప్పి ఉన్న వ్యక్తికి, నొప్పి ప్రధాన లక్షణం. సెకండరీ తలనొప్పి వేరొక ఆరోగ్య సమస్య నుండి వస్తుంది. అవి: ఒక మెదడు కణితి. ఒక స్ట్రోక్. ఒక ఇన్ఫెక్షన్ పీటి వల్ల వచ్చే తలనొప్పులు ఎడమ వైపుతో సహా ఏ ప్రదేశంలోనైనా సంభవించవచ్చు.

మైగ్రేన్ తలనొప్పి మైగ్రేన్ ఎడమ వైపున ఒక మోస్తరు నుండి తీవ్రమైన తలనొప్పికి కారణమవుతుంది. మైగ్రేన్ తలనొప్పి ఒక వైపు వివరీతంగా ఉండవచ్చు. నొప్పి కన్ను లేదా టెంపుల్ చుట్టూ ప్రారంభమవుతుంది. తరువాత తల అంతటా వ్యాపిస్తుంది. మైగ్రేన్ యొక్క కొన్ని ఇతర లక్షణాలు: దృష్టిలో మార్పులు, వికారం మరియు వాంతులు, తల తిరగడం, ధ్వని, కాంతి, సుర్రు లేదా వానకు తీవ్ర సున్నితత్వం, ముఖం లేదా అంత్య భాగాలలో తిమ్మిరి లేదా జలదరింపు అనుభూతి హెమిప్లెజిక్ మైగ్రేన్ అని పిలువబడే ఒక అరుదైన మైగ్రేన్, శరీరం యొక్క ఒక వైపున అవయవాలు మరియు ముఖంలో బలహీనతను కూడా కలిగిస్తుంది. మైగ్రేన్ నొప్పి సాధారణంగా 4-72 గంటల వరకు ఉంటుంది. ఒక వ్యక్తి చికిత్స గదిలో పడుకుని, నొప్పి పోయే వరకు విశ్రాంతి తీసుకోవలసి ఉంటుంది. మైగ్రేన్‌కు కచ్చితమైన కారణాలు ఇప్పటి వరకు తెలియలేదు. కానీ జన్యుపరమైన కారకాలు మరియు పర్యావరణ ట్రిగ్గర్‌లు పాత్రను పోషిస్తాయి. ఒత్తిడి, 80% కేసుల్లో కనిపిస్తుంది. హార్మోన్ల మార్పులు, ఆల్కహాల్, చీజ్ మరియు చాక్లెట్ వంటి కొన్ని ఆహారాల వల్ల మైగ్రేన్ తలనొప్పి, చాలా ఎక్కువ లేదా చాలా తక్కువగా నిద్రపోవడం, ప్రకాశవంతమైన లైట్లు లేదా మినుకుమినుకుమనే లైట్ల వల్ల తలనొప్పి. పరిమళ ద్రవ్యాలు వంటి వాసనలు.

క్లస్టర్ తలనొప్పి తలకు ఒక వైపు, తరచుగా కంటి చుట్టూ తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది. నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. తలనొప్పి 4-12 వారాల పాటు అనేక ఎపిసోడ్‌లలో ఉత్పన్నమవుతుంది. ఆపై ఆగిపోతుంది. బహుశా చాలా సంవత్సరాలు. వారు తరచుగా ప్రతిసారీ ఒకే వైపును ప్రభావితం చేస్తారు.

సాధారణ లక్షణాలు: ఒక కన్ను వెనుక నొప్పి, దెంపుల్, నుదిటికి ఒక వైపు నొప్పి. సాధారణంగా నిద్రకు ఉపక్రమించిన 1-2 గంటల తర్వాత నొప్పి వస్తుంది. నొప్పి 5-10 నిమిషాల తర్వాత గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. తీవ్రమైన నొప్పి 30-60 నిమిషాలు ఉంటుంది క్లస్టర్ తలనొప్పికి కచ్చితమైన కారణం తెలియదు. హైపోథాలమస్ అని పిలువబడే మెదడులోని ఒక భాగాన్ని మరియు ట్రిజెమినల్ నర్వమ్ యొక్క నరాలు మరియు రక్త నాళాలను కలిగి ఉంటుందని నమ్ముతారు. ఇది కళ్ళు మరియు ముఖానికి ప్రభావితం చేస్తుంది.

సర్వికోజెనిక్ తలనొప్పి ఈ రకమైన తలనొప్పి మెడకు గాయం, లేదా ఆర్థరైటిస్ లేదా వెన్నెముక సైఫాగంలో వెన్నుపూసలో ఇతర మార్పుల వల్ల వస్తుంది. సర్వికోజెనిక్ తలనొప్పి మరిన్ని కారణాలు: మెన్లరు నుండి తీవ్రమైన నొప్పి మెడలో మొదలై ఒకవైపు కళ్ళు మరియు ముఖానికి వ్యాపిస్తుంది. గట్టి మెడ మరియు తగ్గిన కదలిక పరిధి. కళ్ళు, మెడ, భుజాలు మరియు చేతులు చుట్టూ నొప్పి. వికారం. మసక దృష్టి. కాంతి మరియు ధ్వనికి సున్నితత్వం

వాస్కులైటిస్ స్వయం ప్రతిరక్షక దాడిలో శరీరం తన రక్త నాళాలు హానికరమైన పదార్థాలుగా ప్రతిస్పందిస్తుంది. ఇది రక్తనాళాల వాపు యొక్క ఒక రకమైన వాస్కులైటిస్‌కు దారి తీస్తుంది. జెయింట్ సెల్ ఆర్టెరిటిస్, దీనిని టెంపరల్ ఆర్టెరిటిస్ అని కూడా పిలుస్తారు. ఇది తలలోని రక్తనాళాలపై ప్రభావం చూపుతుంది. ఇది సాధారణంగా 50 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో సంభవిస్తుంది. నొప్పి తీవ్రంగా ఉంటుంది అలాగే పీటికి స్పష్టమైన కారణం ఉండదు. థండర్ క్లాప్ తలనొప్పితో, నొప్పి 1 నిమిషంలోపు తీవ్రంగా ఉంటుంది. కనీసం 5 నిమిషాల పాటు ఉంటుంది. వాస్కులైటిస్ వల్ల కలిగే ఇలాంటి తలనొప్పితో, నొప్పి అభివృద్ధి చెందడానికి కొంచెం సమయం పట్టవచ్చు.

బ్రెయిన్ అనూరిజం మెదడు అనూరిజం అనేది మెదడులోని రక్తనాళంలో బలహీనమైన ప్రదేశం. ఇది చీలిపోతే తప్ప సాధారణంగా లక్షణాలను కలిగించదు. ఈ సందర్భంలో, ప్రాణాంతక రక్తస్రావం సంభవించవచ్చు. ఒక వ్యక్తి థండర్‌క్లాప్ తలనొప్పిని అభివృద్ధి చేయవచ్చు. ఇందులో ఆకస్మిక, తీవ్రమైన నొప్పి ఉంటుంది. వారు తలపై బలంగా కొట్టినట్లు అనిపించవచ్చు మరియు శరీరం యొక్క ఒక వైపు బలహీనత కూడా ఉండవచ్చు. బ్రెయిన్ అనూరిజం లక్షణాలు: దృష్టి మార్పులు, మెతలో నొప్పి లేదా దృఢత్వం, వికారం మరియు వాంతులు, కాంతికి సున్నితత్వం, గందరగోళం, స్మృతి కోల్పోవడం, మూర్ఛ.

వైద్యుడిని ఎప్పుడు చూడాలి ఒక వ్యక్తికి తలనొప్పి తీవ్రంగా లేదా నిరంతరంగా ఉంటే లేదా నొప్పి ఏదైనా ఇతర లక్షణాలతో సంభవిస్తే, వారు వైద్య సలహా తీసుకోవాలి.

నివేదికలు అప్ లోడ్ చేయాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పనులకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు అప్ లోడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ కమీషనర్ కోన శశిధర్ ఆదేశించారు. పంచాయతీరాజ్ అంశాలపై కమీషనర్ జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు తదితర భవనాల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలని ఆయన సూచించారు. సిమెంట్ ఇతర బిల్లులు సకాలంలో సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. మండల అధికారులతో తరచూ పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఇటీవల వర్షాలు, వాతావరణ పరిస్థితుల రీత్యా పనుల్లో కొంత జాప్యం జరిగిందని ఆయన అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్ర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి. కృష్ణాజి, జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారి ఓ.ప్రభాకర రావు పాల్గొన్నారు.

వాలంటీర్‌ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందిస్తున్నాం : వంగాగీత

కాకినాడ, (విశాఖ సమాచారమ్): గ్రామ సచివాలయం, వాలంటీర్ వ్యవస్థల ద్వారా నిష్పక్షపాతంగా, అత్యంత పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందిస్తున్నట్లు కాకినాడ ఎంపీ వంగా గీత పేర్కొన్నారు. బుధవారం జగ్గంపేట మండలం, మర్రిపాక గ్రామంలో రూ. 21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ. 17.50 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలను ఎంపీ వంగా గీత, కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు ప్రారంభించారు. అంతకుముందు ఎంపీ వంగా గీత, కలెక్టర్ డా. కృతికా శుక్లా స్థానిక వీరాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతి వర్గం సంక్షేమం లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి పథకాలను అమలుచేస్తున్నారని, అర్హత ఉంటే చాలు లబ్ధి చేకూర్చేలా పటిష్ట ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు. మనబడి- నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారని.. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఏడు లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు వచ్చారని వివరించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన సకల సౌకర్యాలూ ప్రభుత్వం అందిస్తోందని ఎంపీ తెలిపారు. లంచాలకు తావులేకుండా ఎక్కడికీ తిరగాల్సిన పనిలేకుండా పథకాలను లబ్ధిదారులకు చేర్చుతూ పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు.

మారుతున్న గ్రామాల రూపురేఖలు: కలెక్టర్ డా. కృతికా శుక్లా:- జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ ఆరోగ్యకేంద్రాలు ఇలా ప్రభుత్వ ప్రాధాన్య భవనాల ఏర్పాటుతో గ్రామాల రూపురేఖలే మారిపోతున్నాయని తెలిపారు. ఈ కార్యాలయాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి సాధించాలని గ్రామ ప్రజలకు సూచించారు. మర్రిపాక గ్రామానికి కీలకమైన రెండు రహదారుల అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదే విధంగా గ్రామంలో నెలకొన్ననాటుసారా సమస్యను పరిష్కరిస్తామని.. సారా తయారీ, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. జగ్గంపేట నియోజకవర్గంలో 200 భవనాలు మంజూరుకాగా ఇప్పటికే 51 భవనాలు పూర్తయ్యాయని.. స్థానిక శాసనసభ్యుల చొరవ ఇందుకు కారణమని పేర్కొన్నారు. ప్రాధాన్య భవనాల నిర్మాణాల్లో జగ్గంపేట నియోజకవర్గం జిల్లాలోనే తొలి స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఫ్యామిలీ డాక్టర్ విధానం మొదలైందని.. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో అవసరం మేరకు అదనపు తరగతుల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో ఇంగ్లిష్ నైపుణ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ కార్ష్‌క్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ కృతికా శుక్లా వెల్లడించారు.

సమస్యల సత్వర పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు :- జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయడం వల్లే జగ్గంపేట నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రాధాన్య భవనాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా మర్రిపాకలో గుర్తించిన సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు వెల్లడించారు. రహదారుల పనులు పూర్తికాగానే డ్రెయినేజీ వ్యవస్థను అభివృద్ధిచేయనున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వైద్య సేవలకు జగ్గంపేట, కాకినాడ తదితర ప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండానే గ్రామంలోనే సేవలు అందించేందుకు ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాస్, జెడ్‌పీటీసీ సభ్యులు ఒమ్మి బిందు మాధవి రఘురాం, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జనపరెడ్డి హిమశైలు సుబ్బారావు, సర్పంచ్ జగతం ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వంగా గీత, కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు.. జగ్గంపేటలో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం-1, రూ. 21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. భవనాలు అందుబాటులోకి వచ్చినందున వీటిద్వారా మరింత మెరుగ్గా ప్రజలకు సేవలందించాలని సచివాలయ సిబ్బందికి కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు.

త్వరలో కేంద్రాసుపత్రిలో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్

విజయనగరం: ప్రభుత్వ వైద్య కళాశాలగా అవతరించనున్న జిల్లా కేంద్రాసుపత్రిలో త్వరలో అధునాతన ఆపరేషన్ థియేటర్ అందుబాటులో రానుంది. మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్‌ను, సుమారు రూ.2.5కోట్ల సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసేందుకు యునైటెడ్ వే సంస్థ ముందుకు వచ్చింది. పార్వతీపురానికి చెందిన స్వచ్ఛంద సంస్థ జన కల్యాణ సమాఖ్య కృషితో, ఈ సంస్థ జిల్లాలో ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. థియేటర్‌లో సి-ఆర్మ్, లాప్రోస్కోప్, ఎనలైజర్, రెండు ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్లు తదితర అత్యాధునిక పరికరాలతోపాటు అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ అంబులెన్సు కూడా సమకూరనుంది. కేంద్రాసుపత్రిలో ఈ ఆపరేషన్ థియేటర్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి గురువారం పరిశీలించారు. ఏర్పాటు చేయనున్న పరికరాలు, వాటి పనితీరును అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ జి.నాగభూషణరావు, జిల్లా కేంద్రాసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ కె.సీతారామరాజు, యునైటెడ్ వే, జెకెఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం సాగించిన గత 3ఏళ్ల ప్రజారంజక పాలనలో ప్రజలకు చేసిన మేలును వివరించి 19 వార్డు పట్టణ ప్రజానీకంను మళ్లీ సీఎం వైయస్ జగన్ గారిని గెలిపించాలని అని కోరుతూ ఆశీర్వాదములు స్వీకరిస్తున్న ఎమ్మెల్యేఅలజంగి జోగారావు.పార్వతీపురం అర్బన్: పార్వతిపురం పురపాలక సంఘం, చర్చి వీది 10వ సచివాలయం, 19వ వార్డు పరిధిలో గల యర్రా కృష్ణ మూర్తి కాలనీలో గురువారం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఎమ్మెల్యే తమ వార్డుకు విచ్చేసిన సుభసందర్భంగా ఆయన్ని స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ తెలుగు బొదయ్య దంపతులు, స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అంతా కలిసి

ఘనంగా ఆహ్వానించడం జరిగినది. ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి నేరుగా ప్రతీ ఇంటికి వెళ్లి వారికి గల సమస్యలను అడిగి తెలుసుకుని వారికి జగన్ వైసీపీ ప్రభుత్వం ఈమూడెళ్ళ పరిపాలనా కాలంలో చేసిన సహాయాన్ని మరొకసారి తెలియ చేస్తూ, అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకున్న వారి విషయం తెలుసుకుని వివరాలు నమోదు చేయించి వారికి రానున్న కాలంలో పథకాలు అందేలా చర్యలు తీసుకోవడంతో జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీ ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరేస్వరి, వైస్ చైర్మన్ ఇండుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, ఏ ఏం సి వైస్ చైర్మన్ వి శంకర్రావు, మున్సిపాలిటీ పరిధిలో గల వివిధ వార్డుల గౌ, కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, ఏఎంసి డైరెక్టర్లు, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వైసీపీ సీనియర్ నాయకులు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేశ రాజధానిలో కరోనా కల్లోలం!



తగ్గినట్టే తగ్గిన కరోనా మహమ్మారి మళ్లీ కోరలు చాస్తోంది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో కరోనా ప్రజలను బెంబేలెత్తిస్తోంది. సాధారణ ప్రజలతోపాటు సెలబ్రిటీలు దీని బారినపడుతున్నారు. ఇప్పటికే ఒకసారి కరోనా బారినపడి కోలుకున్నవారిని కూడా వదలకుండా విజృంభిస్తోంది.

కరోనా ఒమిక్రాన్ వేరియంటులో కొత్త సబ్-వేరియంట్ BA.2.75 వెలుగుచూసిందని వైద్యులు చెబుతున్నారు. ఇప్పటికే కోవిడ్ టీకా ద్వారా యాంటీబాడీలను పొందినవారికి కూడా సోకుతోందని అంటున్నారు. BA.2.75 అంటువ్యాధుల పెరుగుదలకు దారితీస్తోందని అయితే ఈ వేరియంట్ ప్రమాదకరమైనది కాదన్నారు.

దేశ రాజధాని ఢిల్లీలో ఫోర్త్ వేవ్లో కూడా భారీగా కేసులు నమోదవుతున్నాయి. ఆగస్టు 17 బుధవారం ఒక్కరోజే 1652 కేసులు వెలుగు చూశాయి. దీంతో యాక్టివ్ కేసుల సంఖ్య 6809కి చేరింది. కరోనా వైరస్ సోకిన 8 మంది మృత్యువాత పడ్డారు. పాజిటివిటీ రేటు ఏకంగా 9.92 శాతం ఉండటం గమనార్హం. కాగా 24 గంటల్లో 1702 మంది కోలుకున్నారు.

ఆగస్టు 1 నుంచి ఢిల్లీలో కరోనా కేసులు వంద శాతం పెరగడం గమనార్హం. గత వారం నుంచి అంటే ఆగస్టు 13 నుంచి రోజుకు ఐదుగురికి తగ్గకుండా కరోనా బారినపడి మృతి చెందుతున్నారు. అదేవిధంగా ఢిల్లీ ఆస్పత్రుల్లో కరోనాతో చేరినవారి సంఖ్య ఏకంగా రెండు రెట్లు పెరిగిందని వైద్యలు అంటున్నారు. 205 మందికి ఆక్సిజన్ అవసరమవుతోంది. 22 మంది వెంటిలేటర్ పైన ఉన్నారు. ఐసీయూలో ఆగస్టు 16 నాటికి 202 మంది ఉన్నారు.

కోవిడ్ పాజిటివిటీ రేటు పెరగడంతో ఢిల్లీ ప్రభుత్వం వైద్యాధికారులు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.గత రెండు వారాలుగా రోజూ 2000 కేసులు వస్తుండటంతో వైద్య ఆరోగ్య శాఖాధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే రెండు కోవిడ్ డోసులు వేసుకున్నవారికి బూస్టర్ డోసు వేస్తున్నారు. కోవిడ్ రెండు డోసుల కంటే ఈ బూస్టర్ డోస్టు మంచి ప్రభావవంతంగా పనిచేస్తోందని చెబుతున్నారు.

మరోవైపు దేశవ్యాప్తంగా ఆగస్టు 17న 9062 కరోనా కేసులు నమోదయ్యాయి. 36 మంది మృతి చెందారు. ప్రస్తుతం 105058 యాక్టివ్ కేసులు ఉన్నాయి.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): మున్సిపల్ పర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికుల, ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పార్వతీపురం మన్యం జిల్లా సిఐటీయు అధ్యక్షులు గొర్లి వెంకటరమణ ఆధ్వర్యంలో పార్వతీపురం మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులతో నిరశన తెలిపి అనంతరం మున్సిపల్ యఫ్ ఏ సి కమీషనరు ఆనంద్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ పర్మినెంట్ పారిశుద్ధ్య కార్మికులకు రెండు సంవత్సరముల నుండి సరెండర్ లీవ్ లు ఇవ్వలేదని,2020,2021 సంవత్సరానికి యూనిఫారమ్స్ ఇచ్చారు కుట్టుకూలి ఇవ్వలేదని,%ూూ+ూ% బాండ్లు ఇద్దరికి ఇవ్వలేదని అన్నారు.ఇంజనీరింగ్ కార్మికులకు కనీషవేతనం 21000/ వెయ్యి ఇవ్వాలని,కార్మిక కుటుంబాలకు నిలిపివేసిన సంక్షేమ పథకములు పునరుద్ధరన చేయాలని,ఇంజనీరింగ్ కార్మికులను, కంప్యూటర్ ఆపరేటర్లకు పరిమినెంట్ చేయాలని, అన్నారు.ఈ కార్యక్రమంలో తాడ్డి రాజ్ కుమార్(వినయ్) కొమ్ముగణపతి, నాగరాజు, చిన్నికృష్ణ, యం.రాజేష్ కృష్ణవేణి,బి.ఉమామహెశ్ నాగవంశం శివ,బంగారు రాజా పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ప్రకటన పట్ల హర్షం

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ప్రకటన చేయడం పట్ల గిరిజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్, తాడంగి సాయి బాబు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అదికారులను ఆదేశించారుఅన్నారు.

ఇదే సంధర్భంలో జిల్లా కేంద్రం పార్వతీపురం లోనే మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం తరుపున ముఖ్యమంత్రి కు విజ్ఞప్తి చేస్తున్నాము.

జమ్ము కశ్మీర్లో స్థానికేతరులకూ ఓటు

జమ్ము కశ్మీర్ ఎన్నికల సంఘం సంచలన ప్రకటన చేసింది. స్థానికేతరులను సైతం ఓటర్లుగా పరిగణన లోకి తీసుకుంటున్నట్లు.. ఓటు హక్కు కల్పిస్తున్నట్లు తెలిపింది. సీఈవో హిర్దేశ్ కుమార్ స్వయంగా చేసిన ఈ ప్రకటన.. ఇప్పుడు రాజకీయంగా పెను దుమారం రేపుతోంది.

ఆర్టికల్ 370 రద్దు జమ్ము కశ్మీర్-లఢఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలుగా మారిన తర్వాత.. తిరిగి రాజకీయ స్థిరత్వం నెలకొల్పేందుకు కేంద్రంలోని మోడీ సర్కారు ప్రయత్నాలు మొదలుపెట్టిందనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో.. ఎన్నికల నిర్వహణ వీలైనంత త్వరలోనే ఉంటుందని కేంద్ర హెూం మంత్రి అమిత్షా ప్రకటించారు. ఈ క్రమంలో.. ఇప్పుడు ఈసీ ఓటర్లుగా స్థానికేతరులనూ గుర్తిస్తామని ప్రకటించడం రాజకీయ దుమారానికి దారితీస్తోంది.

ఉద్యోగులు విద్యార్థులు వలస కూలీలు.. ఇలా బయటి నుంచి వచ్చి జమ్ము కశ్మీర్లో ఉంటున్న వాళ్లకు ఓటు హక్కు దక్కనుంది. అంతేకాదు వాళ్లు ఓటర్ రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో 'నివాసం' అనే ఆప్షన్ తప్పనిసరేం కాదని మినహాయింపు ఇస్తున్నామని జమ్ము కశ్మీర్ ఈసీ వెల్లడించింది. ఇక జమ్ము కశ్మీర్లో భద్రత కోసం వేరే రాష్ట్రాల నుంచి వచ్చిన సిబ్బంది సైతం ఓటు హక్కుకు అర్హులేనని వాళ్లు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సీఈవో హిర్దేశ్ కుమార్ వెల్లడించారు.

అక్టోబర్ 1 2022 వరకు పద్దెనిమిదేళ్లు పూర్తి చేసుకున్న వాళ్లు వచ్చే జమ్ము కశ్మీర్ ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హులని నవంబర్ 25వ తేదీ లోపు ఓటర్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హిర్దేశ్ కుమార్ వెల్లడించారు.

జమ్ము కశ్మీర్లో పద్దెనిమిదేళ్లు పైబడిన జనాభా 98 లక్షలకు పైనే. అందునా.. ప్రస్తుతం ఉన్న ఓటర్లు లిస్టో 76 లక్షల మందే ఉన్నారు. ఈసీ తీసుకున్న స్థానికేతరులకు ఓటు హక్కు నిర్ణయంతో మరో పాతిక-ముప్పై లక్షలకు పైగా కొత్త ఓటర్లు.. జమ్ము కశ్మీర్ ఓటర్ల కింద జమ కానున్నట్లు అంచనా.

ఇక ఈసీ తాజా ప్రకటనను ఆధారంగా చేసుకుని జమ్ము కశ్మీర్ స్థానిక పార్టీలు.. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. బీజేపీ ఓటు రాజకీయమంటూ మాజీ ముఖ్యమంత్రులు మెహబూబా ముఫ్తీ ఒమర్ అబ్దుల్లాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్వీట్లు చేశారు.

23 రాష్ట్ర విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఆగస్టు 23 న విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ ఆధ్వర్యంలో జరుగు రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రాజశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.శ్రావణ్ కుమార్, పిడిఎస్ఓ పార్వతీపురం డివిజన్ కన్వీనర్ కె.సోమేశ్వరరావు పార్వతీపురం మన్యం జిల్లా విద్యాసంస్థ యాజమాన్లకు, విద్యార్థిని, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. గురువారం బందుకు సంబంధించిన గోడపత్రికలను పార్వతీపురం స్థానిక సుందరయ్య భవనంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన మోసపూరిత వైఖరితో వ్యవహరిస్తుందని దీనిని విద్యార్థి సంఘాలు ఐక్యంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. జగన్ ప్రభుత్వం మూడేళ్ల పాలనలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. కావున మన్యం జిల్లాలో ఉన్న పోస్టుమట్రిక్ కళాశాల హాస్టలకు సొంత భవనాలు, అదనపు భవనాలు నిర్మించాలని, పార్వతీపురం కేంద్రంలో మెడికల్ కాలేజీ, పీజీ సెంటర్ ఏర్పాటు చేయాలని, పెండింగులో ఉన్న విద్యాదీవెన, వసతిదీవెన, అమ్మఒడి వెంటనే విడుదల చేయాలి. విద్యార్థుందరికి వర్తింపచేయాలని, పెంచిన బస్ పాస్ చార్జీలు తగ్గించాలని, నూతన జాతీయ విద్యా విధనం - 2020 రద్దు చేయాలని, 3,4,5 తరగతులను హై స్కూల్స్ లో విలీనం ఆపాలని, జీవోలు 84, 85,117,128 రద్దు చేయాలని, పాఠ్య, నోట్ పుస్తకాలు, విద్యకానుక, యూనిఫారాలు పూర్తిస్థాయిలో అందించాలని, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు అందరికీ అందించాలని, జీవో నెం. 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకు పూర్తి ఫీజులు చెల్లించాలని, కామన్ పీజీ ప్రవేశ పరీక్ష రద్దు చేయాలని, కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి. 25 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, బైజుస్ ఒప్పందాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వమే ఉచిత ట్యాబ్ లు అందించాలని, విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని తదితర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యార్థి సంఘాల ఐక్యవేదికగా జరుగుతున్న ఈ బందు దృశ్యనైన ప్రభుత్వం సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని, లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్. సింహాచలం, కె.రాజు, మరియు కమిటీ సభ్యులు బి.ధనుంజయ్, వి.గణేష్, కె.రాజేంద్ర, పి.ప్రభాస్, పి.గోపాల్, కె.రాము, టీ.ప్రభాస్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. వంశీ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే కన్నబాబు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): గంగనాపల్లి సర్పంచ్ గీసాలమహాలక్ష్మి మరియు వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు గీసాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి కాకినాడ శాసనసభ్యులు కురసాల కన్నబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల, కాకినాడ ఎంపీ వంగ గీతా విశ్వనాథ్ పాల్గొని ప్రారంభించారు. ముందుగా గ్రామం ముఖద్వారం , అనంతరం 1కోటి 54లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం ,రైతు భరోసా కేంద్రం, వైస్సార్ విలేజ్ క్లినిక్, జగనన్న పాల వెల్లువ మహిళా డైరీ సహకార సంఘం నూతన భవనాలును, మరియు 16 లక్షల 50 వేల రూపాయలతో డిజిటల్ లైబ్రరీ భవనానకి శంకుస్థాపనలును చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అన్ని సదుపాయాలు ఒకేచోట సమకూర్చిన గీసాల శ్రీనివాసరావు ను ప్రత్యేకంగా కన్నబాబు అభినందించారు.

అభివృద్ధి-సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశానికి దిక్సూచిగా నిలుస్తుందని కాకినాడ పార్లమెంటు సభ్యులు వంగా గీత పేర్కొన్నారు. గురువారం ఉదయం కాకినాడ గ్రామీణ నియోజకవర్గం, కాకినాడ గ్రామీణ మండలం గంగనాపల్లి గ్రామంలో ప్రభుత్వ శాశ్వత భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగాగీత, కాకినాడ జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, కాకినాడ గ్రామీణ నియోజకవర్గం కురసాల కన్నబాబు తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ విలేజ్ క్లీనిక్, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్ లను ప్రారంభించారు. అదేవిధంగా డిజిటల్ లైబ్రరీకి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వంగాగీత మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వం అందించే అన్ని రకాల సేవలను ప్రజల వద్దకు, అందుబాటులో ఉంచాలని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంకల్పించడం జరిగిందన్నారు. నేడు అభివృద్ధి-సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశానికి దిక్సూచిగా నిలుస్తుందని ఈ ఘనత గౌరవ ముఖ్యమంత్రికే చెందుతుందని ఆమె తెలిపారు. గ్రామ సచివాలయ ప్రాంగణంలో అన్ని ప్రభుత్వ భవనాలు ఒకే చోట ఒకే వరుసలో నిర్మించి ప్రజలకు అందుబాటులో తీసుకురావడం గొప్ప శుభపరిణామన్నారు. ప్రభుత్వ సేవ నిమిత్తం ఒకసారి ప్రజలు ఈ ప్రాంతంలో అడుగుపెడితే వారు కావలసిన అన్ని ప్రభుత్వ సదుపాయాలు ఇక్కడ పొందవచ్చన్నారు. సచివాలయం, ఆర్బీకే, వైఎస్సార్ విలేజ్ క్లినిక్, బిఎంసియు ఈ నాలుగు భవనాలు ఒకే ప్రాంగణంలో నిర్మించడంతో ఈ భవనాలు రాష్ట్రంలో ఇతర ప్రాంతాల వారికి ఆదర్శంగా నిలుస్తాయని ఆమె తెలిపారు. ఈ భవనాలు నిర్మాణాల కొరకు స్థానిక సర్పంచ్ తో పాటు వార్డు మెంబర్లు.. అధికారులతో సమన్వయం చేసుకొని చక్కని కృషి చేశారని ఎంపీ అభినందించారు.

జిల్లాలో మొదటి సారిగా ప్రభుత్వ భవనాలు అన్ని ఒకే ప్రాంగణంలో...కలెక్టరు డా. కృతికా శుక్లా..

కాకినాడ జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా మాట్లాడుతూ ఒక మోడల్ విలేజ్ గా జిల్లాలో అన్ని ప్రభుత్వ శాశ్వత భవనాలు గంగానపల్లి గ్రామంలో ఒకే చోట నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులకు సంబంధించి గ్రామ సచివాలయం రూ.35 లక్షలు, రైతు భరోసా కేంద్రం రూ.21.80లక్షలు, వైఎస్సార్ విలేజ్ క్లీనిక్ రూ.17.50లక్షలు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ రూ.15.74 లక్షలతో నిర్మించడం జరిగిందని కలెక్టరు తెలిపారు. వీటితోపాటు మరో 16లక్షల రూపాయలు వ్యయంతో డిజిటల్ లైబ్రరీకి శంకుస్థాపన కూడా చేయడం జరిగిందన్నారు.

గ్రామస్థాయిలో, క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున పరిపాలన సంస్కరణలు అమలు జరుగుతున్నాయి.

గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పెద్ద సంకల్పంతో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నూతనంగా గ్రామ సచివాలయం, వాలంటరీ వ్యవస్థలు నెలకొల్పడం జరిగిందని కాకినాడ గ్రామీణ నియోజకవర్గ శాసనసభ్యులు కురసాల కన్నబాబు అన్నారు. ఈ వ్యవస్థలు రెండు దేశం మొత్తాన్ని ఆకర్షిస్తున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఒక వినూత్నమైన సంస్కరణలు ప్రారంభించడమే కాకుండా గ్రామస్థాయిలో, క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున పరిపాలన సంస్కరణలు జరుగుతున్నాయన్న విషయం కేంద్ర ప్రభుత్వం గుర్తించడమే కాకుండా వివిధ రాష్ట్రాలు ఈ విధానాలపై అధ్యయనం చేస్తున్నాయన్నారు. కాకినాడ గ్రామీణ మండలం గంగనపల్లి గ్రామంలో ఒక మోడల్ ప్రాంగణంగా దీన్ని తీర్చిదిద్దడం జరిగిందని, ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలను ఒకచోటే లభ్యమయ్యే విధంగా ప్రభుత్వ భవనాలు ఒకే ప్రాంగణంలో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ భవనాల ద్వారా గంగానపల్లి గ్రామం రాష్ట్రంలో ఒక ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్రమంతటా ప్రభుత్వ శాశ్వత భవనాల నిర్మాణ పనులు రెండు సంవత్సరాల క్రితమే ప్రారంభమైనప్పటికీ కరోనా కారణం గా కొంతకాలం పనుల్లో జాప్యం జరిగిందని ఇప్పుడు పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముందు చూపు, సంక్షేమం, అభివృద్ధిని నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం అమలు చేయడం ద్వారా భారతదేశంలో ఉత్తమ పనితీరు కనబరిచిన ముఖ్యమంత్రులలో అయిదవ స్థానం రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కడం అభినందనీయమని కురసాల కన్నబాబు తెలిపారు.

తొలుత నూతనంగా నిర్మించిన గంగానపల్లి ముఖ ద్వారమును ఎంపీ, కలెక్టరు, ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీరు ఎం శ్రీనివాసు, ఏడీఎ పద్మశ్రీ, కాకినాడ గ్రామీణ మండలం ఎంపీడీవో పీ. నారాయణమూర్తి, తహసీల్దార్ మురార్జీ, గంగనాపల్లి గ్రామ సర్పంచ్ గీసాల మహాలక్ష్మి, ఏఎంసీ చైర్ పర్సన్ జి. శ్రీనివాసు, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లకు మెరుగైన చరవాణి అందించేందుకు చర్యలు చేపట్టాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): అంగన్వాడీ కార్యకర్తలు లకు మెరుగైన చరవాణి లు అందించాలని అంగన్వాడీ అధ్యక్షులు కొల్లి జయమ్మ కోరారు.పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యాన అంగన్వాడీటీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పత్రికా విలేకర్ల సమావేశం గురువారం ఏర్పాటు చేసారు.పత్రికా విలేకరులతో అంగన్వాడీటీచర్ అండ్ హెల్పర్స్ నాయకులు గొర్లి జయమ్మ సీఐటీయూ నాయకులు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కలిసి 2017 సంవత్సరంలో అన్ని అంగన్వాడీ సెంటర్లు నిర్వహణకు గాను నాణ్యత లేని సెల్ఫోన్లుఇవ్వడంతో అన్ని అంగన్వాడీ సెంటర్లులొ నేటికి తొంభ్కె శాతం వరకు పూర్తిగా సెల్ఫోన్లు పాడైపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ పోషక యాప్ వివిధ రకాల యాప్ లతో పాటు గర్భిణీ స్త్రీలు,చిన్నపిల్లలు బాలింతలు వివిధ రకాల లబ్ధిదారులు యొక్క ఆధార్ కార్డులను సెల్ఫోన్ ద్వారా ఫీడ్ చేయాలన్నారు.ఒకవైపు పాడైన సెల్ఫోన్లు ద్వారా మరో వైపు ఏజెన్సీ ప్రాంతంలో సిగ్నల్ లేక సెల్ఫోన్లు పనిచేయగా అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు.సకాలంలో రిపోర్టు అంగన్వాడీ కేంద్రంలో గల టీచర్స్ జిల్లా స్థాయి అధికారులకు అందించలేక చాలా ఇబ్బంది పడే పరిస్థితిఏర్పడిందన్నారు.ఇలాంటి సందర్భంలో జిల్లా స్థాయి అధికారులైన పీడీ సి డి పి ఓ లు కలసిఅంగన్వాడీ టీచర్లు పైన అనేక విధాలుగా ఒత్తిడి మీద ఒత్తిడి తేవడం మెడపై కత్తి పెట్టే విధంగా జరుగుతుందన్నారు.ఇలా కొనసాగడం వల్లే హిందూపురంలో ఒక ఆంగనవాడి కార్యకర్త కూడా మృతి చెందిన పరిస్థితి ఉందనిఇలాంటి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం 85 కోట్ల రూపాయలు విడుదల చేసి అంగనవాడి సెంటర్లు ను అన్నివిధాలుగా ఆదుకుంటాము మెరుగైన సెల్ఫోనులు ఇస్తామని చెప్పినప్పుడు కూడా ఎటువంటి పురోగతి లేదని కావున వెంటనే ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 85 కోట్ల రూపాయలు విడుదల చేసి మెరుగైన సెల్ఫోన్లు ట్యాబ్లులు అంగన్వాడీ సెంటర్లకు ఇచ్చి అన్ని విధాలుగా అంగన్వాడీ సెంటర్లులి మౌలిక వసతులు కల్పించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని నాయకులు తెలియజేస్థామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు లక్ష్మీ గంగమ్మ గుంపమ్మ,లక్ష్మీ ఆ రుద్రమ్మ అనూరాధ మంగమ్మ పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు క్రీడా సామగ్రి వితరణ

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కరప మండలం పెద్దాపురప్పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు పూర్వ విద్యార్థులు క్రీడా సామగ్రి వితరణ చేశారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో క్రీడ అభివృద్ధి కోసం 2001 - 2002 వ సంవత్సరం పూర్వ విద్యార్థులు రూ.95వేల ఖరీదు చేసే 40 అడుగుల లాడర్, పార్ ల్లెల్ బార్ ఒక సెట్,హారిజాంటల్ బార్ 30 అడుగులు,హ్యాండ్ బాల్ గోల్ పోస్టులు,త్రోబాల్, టెన్నికోయిట్ ,షటిల్ పోల్స్ , సాఫ్ట్ బాల్ అండ్ బేస్ బాల్ నెట్ ప్రాక్టీస్ పోల్స్ బహూకరించారు. వీటి వలన విద్యార్థులకు మానసిక ఉల్లాసము,శారీరక దారుఢ్యం ,క్రీడల పట్ల ఆసక్తి పెరిగి నైపుణ్యం గల క్రీడాకారులు గా విద్యార్థులు రాణించాలని,క్రీడాకారులు ఉన్నతికి ఉపయోగ పడాలని పూర్వ విద్యార్థులు భావించి క్రీడ సామగ్రిని పాఠశాలకు అందించారు.పూర్వ విద్యార్థు లనుఅందరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎస్ ఎస్ ఎస్ శ్రీనివాస్, ఎన్ సి సి ఉపాధ్యాయులు టి. వెంకటరావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు ,గ్రామ పెద్దలు అభినందించారు.

జగన్ పాలనలో సంక్షేమ కంటే పన్నులు బాదుడే బాదుడు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైసీపీ అధికారంలోకి వచ్చినప్పుడు నుండి ప్రజలపై భారాలు బాదుళ్లు కరెంట్ షాకులతో అధిక ధ రలతో కొత్త పన్నులతో ప్రజలకు సంక్షేమం ఇచ్చే దానికంటే ప్రజలపై బాదుడే ఎక్కువ అని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొలతల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. గత మూడు సంవత్సరాల నుండి అధిక ధరలు నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశానికి ఎగిశాయని అభివృద్ధి లేదు ఉద్యోగాలు లేవు ఉపాధి లేదు అయినప్పటికీ ప్రజలకు బాధలు తప్పడం లేదని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బటన్ నొక్కుతూ జనాల బ్రతుకులను పన్నుల భారంతో నొక్కుతున్నారని మూడేళ్లుగా అనుసరిస్తున్న జగన్ రెడ్డి స్కీములు పరిశీలించినట్లయితే ప్రజలకు సందేహం రాక మానదు. ఉదాహరణకు వాహన మిత్ర పథకానికి 10 వేలు రూపాయలు జగన్ రెడ్డి బటన్ నొక్కిన వెంటనే వాహనదారులకు అడుగడుగునా గుంతల తో వాహనం కుదైలై రిపేర్లు కయ్య ఖర్చు ఎక్కువ అమ్మ ఒడి పథకం 14 వేలు వేస్తారని నాన్న బుడ్డి పేరుతో 32 వేలు లాగేస్తున్నారని ఏ పథకం ఇచ్చిన ఆ నెలలో బాదుడు కార్యక్రమం ఉంటుందని చెత్త పన్ను పెట్రోల్ సెస్ ఆర్టీసీ చార్జీలు రెండుసార్లు పెంచారని కరెంటు చార్జీలు నాలుగు సార్లు పెంచారని ఆస్తి పన్ను నిత్యవసర వస్తువులు ధరలు పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ఇలా వరుస బాదులతో జనం పెట్టే ఆర్తనాదాలు ప్రభుత్వానికి వినబడడం లేదని ప్రజల కష్టాలు కనబడడం లేదు ప్రజలు గొగ్గులు వినబడడం లేదు కళ్ళుండి కబోదిలాగా వైసీపీ ప్రభుత్వం నటిస్తుందని వెంకటరావు ఘాటుగా విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడ్జెట్లో కేటాయించిన ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలకు కేటాయించిన నిధులను వారి సంక్షేమం కోసం 112 పథకాలు ప్రవేశపెట్టారని అవి అన్ని కూడా ప్రజలకు చేరాయని కానీ వైసిపి ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజలకు ఇచ్చేది గోరంత జగన్ రెడ్డి నొక్కేది కొండంత బటన్ రెడ్డి నొక్కటం ద్వారా లబ్ధి అందేది కొందరికే కానీ ఆ బరువును మాత్రం రాష్ట్ర ప్రజలందరు మోయవలసి వస్తుందని వెంకటరావు మండిపడ్డారు. ప్రజలు ఇప్పుడిప్పుడే జగన్ రెడ్డి మాయలను తెలుసుకుంటున్నారని తగిన సమయంలో తగిన రీతిలో బుద్ధి చెబుతారని వెంకటరావు వ్యాఖ్యానించారు.

ప్రయాణికుల భద్రతే ముఖ్యం

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): :ప్రయాణికుల భద్రతకే మొదటి ప్రాధాన్యత, నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి ఆదాయం పెంపొందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ ద్వారకా తిరుమలరావు అన్నారు. పార్వతీపురం ఆర్టీసీ డిపోను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) బ్రహ్మానందరెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరావు గురువారం సందర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కరోనా సమయంలో ఆర్టీసీకి పూర్తి స్థాయిలో నస్థపోయినప్పటికీ ప్రజలను దృష్టిలో పెట్టుకుని చార్జీలు పెంచలేదన్నారు. వివిధ రాష్ట్రాల్లో కరోనా సమయంలో ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకపోయినా మన రాష్ట్రంలో ఇచ్చాము. పార్వతిపురంలోని పాత బస్సులను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేస్తాం. అలాగే డీజిల్ తో పాటుగా టైర్లు, ఇతర వస్తువుల ధరలు భారీగా పెరిగిన విషయాన్ని ఆయన వెల్లడించారు. ఇక ఆదాయం సమకూర్చుకునే పనిలో ఆర్టీసీ కార్గో ఆదాయంపై దృష్టి పెట్టామని తెలిపారు. విడతల వారీగా పల్లెవెలుగు, డీలక్స్, ఎక్స్ప్రెస్ బస్సులను పూర్తి స్థాయిలో ఆధునీకరించే పని చేపట్టామని చెప్పారు. ఆర్టీసీ ప్రయాణీకులకు చక్కటి రవాణా వ్యవస్థను అందించటం, ఇదే సమయంలో ఆదాయం పెంచుకోవటం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ వస్తున్న సెప్టెంబర్ నాటికి ఆర్టీసీ ఉద్యోగుల వేతన, ఇతర అలెవెన్సుల్లో మంజూరులో ఉన్న సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. నైట్హాల్ట్ బస్సు సర్వీసులను పునరుద్ధరించేందుకు, ఇతర ప్రాంతాల్లో బస్సులు పునరుద్ధరణకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక సర్వే చేపడతామని స్పష్టం చేశారు. డిపో ఆవరణలో ఎండీ ద్వారకాతిరుమలరావు కొబ్బరి మొక్కలు నాటారు. అనంతరం డిపోలో ఆర్టీసీ ఉద్యోగులు, ఉన్నతాధికారులతో ఎండీ సమావేశమయ్యారు. ఈ సందర్శనలో ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు వెంట ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మానందరెడ్డి, పార్వతిపురం ఆర్టీసీ డిపో డిఎం దుర్గ, ఆర్టీసీ, పోలీసు అధికారులు ఉన్నారు.

విద్యా హక్కు చట్టం క్రింద ఉచిత సీట్లు

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): విద్యా హక్కు చట్టం క్రింద ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు కేటాయించడం జరుగుతుందని ఇన్ ఛార్జ్ జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీ రావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో 1 నుండి 10వ తరగతి వరకు విద్యా హక్కు చట్టం 2019 క్రింద 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయిస్తు ఉత్తర్వులు జారీ అయ్యాయని చెప్పారు. అర్హత గల విద్యార్థులు ఉచిత సీటు కొరకు http://cso.ap.gov.in వెబ్ సైట్ లో ఆగస్టు 26వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. లాటరీ ద్వారా సీట్లు కేటాయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మొదటి జాబితా ఆగష్టు 30వ తేదీన వెలువడుతుందని చెప్పారు. సెప్టెంబరు 2వ తేదీన తుది ఫలితాలు ప్రకటిస్తారని, మిగిలివున్న సీట్లకు అర్హత మేరకు రెండవ జాబితాలో భర్తీ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. సందేహాల టోల్ ఫ్రీ నబరు 14417కి సంప్రదించవచ్చని చెప్పారు. చట్టం కింద అనాధలు, హెచ్.ఐ.వి బాధితులు, దివ్యాంగులకు 5 శాతం, ఎస్.సిలకు 10 శాతం, ఎస్.టిలకు 4 శాతం, బి.సిలు, మైనారిటీ ఇతర వర్గాలకు 6 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇతర కులాలకు (ఓ.సి) సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతంలో రూ.1.44 లక్షలు మించి ఉండరాదని ఆయన స్పష్టం చేశారు.

మంచి సమర యుడు చారిట బుల్ ట్రస్టు చే సన్మానం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): భారతదేశంలో 1793 సంవత్సరంలో స్వచ్ఛంద సేవప్రారంభించిన డాక్టర్ విలియం కేరి261 జన్మదిన ను, 75వ భారత స్వాతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకొని కాకినాడ భానుగుడి రిజర్వ్ లైన్స్ చెందిన మంచి సమరయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు Rev. L జ్ఞాన సుధాకర్ బాబు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆలోచన మేరకు అజదీ క అమృత్ మహోత్సవం లోభాగంగా ఆగస్టు 17వ తారీకు బుధవారము సాయంత్రము 4 గంటలకు కాకినాడ జిల్లా,తూర్పుగోదావరి జిల్లా కోనసీమ జిల్లా, అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా లో ప్రతిరోజు బియ్యము కిరాణా భోజనాలు బట్టలు స్వచ్ఛందంగా ఇస్తున్న ప్రముఖ NGOలను 2020 2022 కోవిడ్ లో ప్రాణాలకు తెగించి వైద్య సేవలు అందించినటువంటి డాక్టర్స్, నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ కు, మున్సిపల్, సానిటరీ, పోలీస్, ప్రెస్,ప్రింట్ మీడియా, HRC, Rti వివిధ విభాగాలకు చెందిన 40 మంది స్వచ్ఛంద సేవకులను ఘనముగా సన్మానించారు.ఈ కార్యక్రమం స్థానిక సర్పవరం బెతస్తా ఆలయ ప్రాంగణంలో ఘనముగా జరిగింది. ముఖ్య అతిథులుగా.. డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, సీనియర్ ప్రీచర్ rev. డేనియల్. సిరంపూర్ యూనివర్సిటీ ట్రెజరర్.. ఆకుమర్తి శామ్యూల్ గారు, కాకినాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పీతల రామారావు, ఫారం ఫర్ RTI jaatiya మహిళా అధ్యక్షురాలు కామిరెడ్డి లలితా దేవి, సీనియర్ జర్నలిస్టులు... బంగారం.రమేష్ బాబు, v. సాయినాథ్, k. సునీల్, తూర్పుగోదావరి జిల్లా ఎన్జీవో ప్రెసిడెంట్ కృష్ణవేణి, సీనియర్ ఎన్జీవో కృష్ణమూర్తిగారు, J. జయ రాములు, తూర్పుగోదావరి జిల్లా సంగీత కళాకారుల సంఘం నాయకులు దోకు బుర్ర రాజుగారు పాల్గొన్నారు.

శత శాతం పనులు గ్రౌండ్ కావాలి

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో నాడు నేడు క్రింద మంజూరైన భవన నిర్మాణ పనులు శత శాతం గ్రౌండింగ్ కావాలని విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ ఆదేశించారు. విద్యాశాఖ మంజూరు చేసిన మన బడి నాడు నేడు పనుల పురోగతిపై స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ సురేష్ కుమార్, నాడు నేడు మౌలిక సదుపాయాల సలహాదారు మురళీధర్ తో కలసి గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో

కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, అంగన్వాడి, పాఠశాల భవనాలు పనులు వేగవంతం చేయాలని సూచించారు. అందుకు అవసరమైన పాలనా అనుమతులు, రివాల్వింగ్ ఫండ్ జమ చేయాలని అన్నారు. లక్ష్యాల పూర్తికి పనుల వేగం పెంచాలన్నారు. నూతన విద్యా విధానం లో మ్యాపింగ్ పూర్తి అయిన స్కూల్స్ లో ఉపాధ్యాయులు, విద్యార్థులను చేర్చాలని అన్నారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా లో విస్తారంగా వర్షాలు కురవడం, సిమెంట్ , ఇసుక సకాలంలో చేరకపోవడం వలన పనులలో కొంత మేర జాప్యం ఏర్పడిందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యా శాఖ అధికారి పి.బ్రహ్మాజీ రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఈ ఈ ప్రభాకర రావు, తదితరులు, పాల్గొన్నారు.

ప్లే స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 10 వ వార్డు , ఆదర్శనగర్ లిటిల్ కిడ్డీస్ ప్లే స్కూల్ లో విద్యార్థులకు శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాధాన్యతను తెలియజేసేందుకు గాను విద్యార్థులచే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహింప చేశారు. చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుని వేషధారణలతో అలరించారు. మరి కొంతమంది విద్యార్థులు శ్రీకృష్ణునికి సంబంధించిన గీతాలకు నృత్యాలు చేసి అకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రావాడ లో ఘనంగా పసరమాంబమ్మ తల్లి పండగ

పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ మండలం రావాడ పంచాయతీలో పసరమాంబమ్మ తల్లి పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ బండారు నాగేశ్వర రావు, పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమ పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు కావలి వాసు , కావలి అప్పలరాజు , కరగాని చంటి , దాసరి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఉపి ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పీటీసీ రాజు

పరవాడ, (విశాఖ సమాచారమ్): ఉప ముఖ్యమంత్రి మరియు దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ను తాడేపల్లిగూడెం లో వారి స్వగృహమునందు పరవాడ జడ్పిటిసి పి ఎస్ రాజు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు నివాళులర్పించిన కోరాడ రాజబాబు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 77వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు వారితోపాటు విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి మరియు భీమిలి రూరల్ మండలం అధ్యక్షులు దీవిఎన్ రాజు ఎక్స్ జెడ్పిటిసి నరగడ అప్పారావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పతివాడ రాంబాబు , ఆళ వలస ఎంపిటిసి కోరాడ రమణ మరియు భీమిలి మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

టీ.డి.పి. భీమిలి రూరల్ మండల విస్తృతస్థాయి సమావేశం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గం పరిధి భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భీమిలి రూరల్ మండలం సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు డి ఏ ఎన్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం మరియు వాటర్ వెరిఫికేషన్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. త్వరితగతిన తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఆదేవిధంగా వాటర్ లిస్ట్ లో ఉన్నటువంటి ఓటర్లను గుర్తించి దొంగ ఓట్లను తొలగించబడిన ఓట్లను కొత్తగా చేర్చబడిన ఓట్లను నిర్ధారించుకొని ఓటర్ లిస్టులో ఉన్న తప్పులను సరి చేసుకోవలసిన బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందని కనుక ఎవరి గ్రామంలో వారు వాటర్ ఐడెంటిఫికేషన్ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ జెడ్పిటిసి నరగడ అప్పారావు, నియోజకవర్గ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు ఎరబాల అనిల్ ప్రసాద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, నాలుగో వార్డ్ అధ్యక్షులు పాసి సర్పంగి రావు, దాకమర్రి సంకురు భుక్త ప్రకాష్ తదితర భీమిలి రూరల్ మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

సెల్ ఫోన్‌లో హాజరు విధానాన్ని రద్దు చేయాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సెల్ ఫోన్‌లో హాజరు వేసే విధానాన్ని రద్దుచేసి ఉపాధ్యాయులు స్వేచ్ఛగా విద్యార్థులకు చదువులు చెప్పునివ్వండ ని మాజీ శాసనసభ్యుడు సభ్యుడు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.సాంత సెల్ ఫోన్ లో ఈ యాప్ వేసుకోవడం వల్ల ఉపాధ్యాయుల వ్యక్తిగత సమాచార భద్రతకు విఘాతం కలుగుతుందని జగదీష్ అన్నారు. ఉపాధ్యాయులపై కక్ష కట్టి ఇలా వేధించడం సబబు కాదని అన్నారు. ఉపాధ్యాయులు అందరికీ సెల్ ఫోన్ సొకర్యం ఉండదు చాలా ప్రాంతాల్లో నెట్వర్క్ సొకర్యం ఉండదు ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయులను దోషిగా నిలబెట్టి విద్యావ్యవస్థను కార్పొరేట్ పరం చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు కనిపిస్తుందని యాప్ ల భారాన్ని తగ్గించి బోధనకు అవకాశం ఇస్తే మెరుగైన ఫలితాలు ముఉపాధ్యాయులు సాధిస్తారని జగదీష్ అన్నారు .ఈ విద్యా సంవత్సరం నుండి ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించబోమని బోధనకే పరిమితం చేస్తామని ప్రగల్భాలు పలికిన విద్యాశాఖ మాత్యులు బొత్స సత్యనారాయణ ఇచ్చిన హామీ గంగలో కలిసిందా అని జగదీష్ అన్నారు. ఇప్పటికే 12 యాప్‌లతో ఉపాధ్యాయులు అనేక విధాల సతమత అవుతున్నారని విద్యపై దృష్టి కేంద్రీకరించలేదని ఎందుకు భిన్నంగా ఉపాధ్యాయులకు సెల్ ఫోన్ నుంచి డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పడం పూర్తిగా విద్యావ్యవస్థను గందరగోళంలో నెట్టడమేనని జగదీష్ అవేదన వ్యక్తపరిచారు .ఇప్పటికే 1,80,000 మంది ఉపాధ్యాయుల్లో ఇప్పటివరకు కేవలం 30 వేల మంది ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకున్నట్లు సమాచారం ఉందన్నారు .నిర్ణిత సమయములోనే పాఠశాలకు చచ్చిన తర్వాత నెట్వర్క్ పనిచేయకపోతే బాధ్యత ఎవరు వహించాలి ఉంటుందని ఉపాధ్యాయులు ప్రశ్నలు కూడా మన అర్థం చేసుకోవాలన్నారు ఇది కేవలం మహమ్మద్ బిన్ తుగ్లక్ పరిపాలనను మైమరిపిస్తుందని జగదీష్ అన్నారు గతంలో బయోమెట్రిక్ హాజరు ప్రవేశపెట్టిన సమయంలో పరికరాలను విద్యాశాఖ అందించింది ఇప్పుడు అవసరమైన పరికరాలను ఇవ్వకుంటానే ఉపాధ్యాయుల ఫోను ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని చెప్పడం , మరియు హాజరు ను ముడిపెట్టడం ఎంతవరకు సబవని జగదీష్ ప్రశ్నించారు ముందల విద్యాశాఖ అధికారులను వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకుందని పీరి చర్యలు పెట్టి అర్థం అవుతుందని ఇప్పటికైనా ఉపాధ్యాయులను చక్కగా విద్యార్థులకు బోధనలు చదువులు చెప్పనిస్తే చక్కని ఫలితాలు వస్తాయని జగదీష్ అశాభావం వ్యక్తం చేశారు ఇప్పటికైనా యాపల గోల ను ఆపండి ఉపాధ్యాయులకు పిల్లలకు చదువులు చెప్పే అవకాశాన్ని ఇవ్వండి అని విద్యాశాఖ మంత్రిని హితవు పలికారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉద్యోగుల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బుద్ద కాశి విశ్వనాధ్ రిటైర్డ్ ఉపాధ్యాయులు కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

8 గ్రామాల విలీనంతో కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నగర పరిధి విస్తరించక పోవడం వలన కాకినాడ అభివృద్ధికి గ్రహణం పట్టిన చందంగా తయారయ్యిందని అఖిలపక్ష అభిప్రాయపడింది. స్థానిక ఇంటి ఎఫ్ మీటింగ్ హాలులో సి పి ఎం ఆధ్వర్యాన గురువారం ఉదయం నగర, గ్రామీణ ప్రాంతాల నాయకులతో అఖిల పక్ష సమావేశం జరిగింది. తిరుమల శెట్టి నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజకీయ పార్టీలు నగర గ్రామీణ పౌర సంఘాలు పాల్గొన్నాయి.

సమావేశంలో సిపిఎం జిల్లా కన్వినర్ మొత్తా రాజశేఖర్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా 8 గ్రామాల్లో పౌర పాలన జరగనియకుండా చేయడం అంటే స్థానిక సంస్థల పై ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యం అర్థమవుతుందన్నారు. అర్బన్ ,రూరల్ యం యల్ ఏ లు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గారు , కురసాల కన్నబాబు గార్లు ఇప్పటికైనా చొరవ తీసుకుని కాకినాడ నగర విస్తరణ , రూరల్ గ్రామాల విలీనం పై దృష్టి పెట్టాలని రాజశేఖర్ డిమాండ్ చేసారు. రిజర్వేషన్ ప్రక్రియ నిర్ణయించడంలో ఏ అవకతవకలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

పౌర సంక్షేమ సంఘం కన్వినర్ దూసర్లపూడి రమణ రాజుమాట్లాడుతూ 8 విలీన గ్రామాల పెండింగ్ అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ గా అధ్యయనం చేసిన 4పేజీలవివరాల ప్రతులను విడుదల చేశారు. 156 ఏళ్లుగా కాకినాడ నగరంలో పరిసర గ్రామాల విలీనం లేకపోవడం వలన తూరంగి ఇంద్రపాలెం వీధిగ రమణయ్య పేట వాకల పూడి వలస పాకల టిడ్కో కాలనీ గంగనాపల్లి గ్రామాలు పంచాయతీ ఎన్నికలకు దూరమై 12ఏళ్లుగా అభివృద్ధికినోచని దుస్థితిలో ఉన్నాయన్నారు. కాకినాడ నగర విస్తీర్ణం పెరగక లేకపోవడం వలన నిధులు దుర్వినియోగం అధికమయ్యిందని నిధులు వెనక్కి మళ్ళిపోతున్న దుస్థితి ఏర్పడిందన్నారు. గ్రామాలను పంచాయతీ రాజ్ నుండి వేరు చేసిన ప్రభుత్వం కౌన్సిల్ తీర్మానం ద్వారా కలుపుకునే చర్యలు చేయక పోవడం వలన పొటికల్ మాఫియా రియల్ ఎస్టేట్ దందా భారీ పరిశ్రమల నుండి వార్షిక ప్యాకేజీకి అలవాటుపడిన ప్రతినిధి వర్గం కారణంగా అభ్యదారుల్లో ఆటంకాలు కలిగిస్తున్న ధోరణి ఏర్పడిందన్నారు. గ్రామాల విలీనం తో 62 డివిజన్లు గా ఎన్నికలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కార్పొరేషన్ స్థాయికి 50డివిజన్లు పైబడి లేకుండా ఓటరు జాబితా సవరణ చేపట్టడం తగదన్నారు. నగర ఓటరు జాబితా లో 25శాతం మేరకు ఒక పొరుడికి రెండు డివిజన్ల లో నమోదు చేర్పబడిందని కమర్షియల్ ఏరియాల్లో పడేళ్ల నాటి పూర్వ రెసిడెన్స్ ఓట్లు తొలగించలేదని మరణించిన వారి పేర్లు కొనసాగుతున్నాయని స్పెషల్ డ్రైవ్ తో ప్రక్షాళన చేసి ఎన్నికలు చేపట్టాలని కోరారు. ఎస్ సి ప్రాతినిధ్యం పెరగడం లేదని ఆయన పేర్కొన్నారు. ఉద్దేశ్య పూర్వకంగా ఎస్ సి యేతర డివిజన్లలో దళిత ఓటు నమోదు పెరగకుండా చేస్తున్న దురాగతం వలన దళిత కార్పొరేటర్ల సంఖ్య పెరగడం లేదన్నారు. గత ఎన్నికల్లో డివిజన్ల సరిహద్దు విభజన నిభందనలకు విరుద్ధంగా జరిగిందని ఆ్వారా రేచర్ల పేట కు దక్కాల్సిన ఎస్ సి రిజర్వేషన్ తారుమారు అయ్యిందని అదే రీతిగా నుమారు 17 డివిజన్లు అశ్వగోలగా విభజన కాబడి నిభందనల ఉల్లంఘన జరిగిందన్నా రు. 2010 నుండి ఏడేళ్లు గా కౌన్సిల్ ఎన్నికలు లేక పోవడం గత అయిదేళ్లుగా పాలకవర్గం బాధ్యత లేకుండా కాలక్షేపం చేయడం వలన నగర పరినర గ్రామాల విలీనం గ్రహణం పట్టిన చందంగా తయార యిందన్నారు. ప్రజల నివాసం లేని మేడలైను ప్రాంతాన్ని విలీనం చేసిన ప్రభుత్వం.. గ్రామ నీటి కోసం , మురుగునీటి విముక్తి కోసం పౌర సౌకర్యాల కల్పన కోసం తపిస్తున్న గ్రామాల ప్రగతికి ముందడుగు వేసే చర్యలు చేపట్టకుండా కాలయాపన చేస్తున్న తీరును దుయ్య బట్టారు. నగర విస్తీర్ణం వలన అదనపు టౌన్ ప్లిడ్ లు పందాది గృహ కల్పల నిర్మాణం నూతన మార్కెట్లు షాపింగ్ కాంప్లెక్సు లు పార్కులు ఏర్పడతాయని సూచించారు. వాకలపూడి నుండి హోప్ ఐలాండ్ కు బోటు పర్యటనలతో పర్యాటక కేంద్రంగా కాకినాడ వృద్ధి చెందే అవకాశం ఏర్పడుతుందన్నారు. నగర విస్తీర్ణం లేక ప్రపంచ బ్యాంకు కు చెందిన ఏపి ఎస్ పి నిధులు ఆర్థిక సంపు గ్రాంట్లు నట్ ఫ్లాన్ పథకాలు స్మార్ట్ సిటీ ఫండ్స్ మున్నగు వాటిల్లో 90శాతం వెనక్కి పోతున్న దుస్థితి వుందన్నారు. భూమి భవనం విలువ ప్రకారం ఇంటి పన్ను విధానం వలన విలీన ప్రాంతాల్లో ఇంటి పన్నులు పెరిగే అవకాశం ఉందదన్నా రు. కుత్తిక రాజకీయాలు విడనాడి చిత్త శుద్ధిగా గ్రేటర్ కాకినాడ ఏర్పాటుకు ఎన్నికల నిర్వాహణ చేపట్టాలని తీర్మానం చేశారు.

ఇంద్రపాలెం సిపిఎం కార్యదర్శి సిహెచ్. విజయ్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు కాని , కార్పొరేషన్ లో విలీనం కాని జరగక పోవడం వలన గ్రామం పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారయ్యిందన్నారు. గ్రామ దంపింగ్ యార్డు సమస్య ఏపరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని అవేదన వ్యక్తం చేసారు. చింతపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ విలీన సమస్య పరిష్కారం కోసం అనవరమైతే సర్వోన్నత న్యాయస్థానం వరకూ వెళ్లేందుకైనా సిద్ధంగా ఉండాలని అజయ్ కుమార్ అన్నారు.

8 విలీన గ్రామాల్లో రోజు వారీ విజ్ఞపన సమావేశాలు చేపట్టాలని ప్రజా సంఘాల గ్రామ కమిటీలు నిర్ణయించాయి.

ఈ సమావేశంలో కె.బోడకొండ (సిపిఐ), పిట్టా వరప్రసాద్ (ఆర్ పి ఐ), బాలాజీ , తుమ్మల రామేష్ (టిడిపి), అయితాబత్తుల రామేశ్వరరావు , (ఆర్ పి ఐ), వాశంశెట్టి చంద్రరావు, కె. పీరబాబు (సిపిఎం) , యం.రామ్ మొహన్ (ఆప్), జ.పాపయ్యనాయుడు (మన ఊరు మన భాధ్యత), తటవర్తి సుబ్బారావు (యస్ సి సి ఆర్) , యం.ఆలీ భాన్ , పి.సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జుత్తుగ శ్రినివాస్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

అట్టహాసంగా గోవింద జన్మదిన వేడుకలు

అనకాపల్లి (విశాఖ సమాచారం)తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ,మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ జన్మదిన వేడుకలు నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు మధ్య గురువారం అట్టహాసంగా జరిగాయి. స్థానిక రింగ్ రోడ్డు లో ఉన్న సెంటకోట కన్వెన్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణుల కోలాహలం మధ్య జన్మదిన కేకును గోవింద సత్యనారాయణ కట్ చేశారు. ముందుగా మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, నిమ్మకాయల చిన్న రాజప్ప పీలకు కేకులు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పీరితోపాటు శాసనసభ్యుడు పేతకోట శెట్టి గణబాబు, తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బుద్ద నాగ జగదీశ్వరరావు, చోడవరం మాజీ శాసనసభ్యుడు రాజు, మాడుగుల ఇంచార్జ్ కుమార్ మాజీ శాసన మండల సభ్యుడు పప్పల చలపతిరావు పీలా కు కేకు తినిపించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ పీలా జన్మదిన సందర్భంగా కార్యకర్తలు చూపిస్తున్న హుషారును వచ్చే ఎన్నికల్లో ఇలాగే చూపించి తెలుగుదేశం విజయానికి కృషి చేయాలని అన్నారు. చినరాజప్ప మాట్లాడుతూ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో తెలుగుదేశం విజయ బావుట ఎగురవేసేందుకుప్రతి కార్యకర్త కృషి చేయాలని, పీలకు శ్రీ నూకంబిక అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. శాసనసభ్యుడు గణబాబు మాట్లాడుతూఅనకాపల్లిలో శాసనసభ్యునిగా పనిచేసి పీలా ప్రజల అందరి మన్ననలు పొందారన్నారు. అనంతరం పట్టణంలోని వర్తకులు తెలుగుదేశం పార్టీ శ్రేణులు గోవింద సత్యనారాయణ ను పూలమాలలతో ముంచెత్తి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమాన్ని ముందు పెందుర్తి నుండి అనకాపల్లి వచ్చిన పీల

కు పార్టీ కార్యకర్తలు అభిమానులు సుంకర మెట్ట జంక్షన్ వద్ద ఘనంగా స్వాగతం పలికారు. మల్ల రామ్ బుజ్జి ఆధ్వర్యంలో తెలుగు యువత భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అయిన శ్రీ నూకంబిక అమ్మవారిని గోవింద సత్యనారాయణ దర్శించుకుని పూజలు చేశారు. అక్కడనుండి జన్మదిన వేదికకు గోవింద చేరుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు భారీ క్రేన్ తో గజమాలను ఆయనకు అలంకరింపజేశారు. గోవింద సత్యనారాయణ జన్మదిన వేడుకలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఎస్వీఆర్ ట్రస్ట్ వైద్యులు సుమారు 50 మంది దాతల ద్వారా రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వాగ్దేవిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వాగ్దేవిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు . విశాఖపట్నం, తేది,18, ఆగస్ము, 2022: అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాధాన్యతను తెలియజేసేందుకు గాను విద్యార్థులచే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహింప చేశారు . వివిధ తరగతులకు చెందిన విద్యార్థిని విద్యార్థులు గోపికలు శ్రీకృష్ణుని వేషధారణలతో అలరించారు మరి కొంతమంది విద్యార్థులు శ్రీకృష్ణునికి సంబంధించిన గీతాలకు నృత్యాలు చేసి అకట్టుకున్నారు . కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపల్ ఎం వి వి సత్యనారాయణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే ఇటువంటి ఉత్సవాలను భావితరాలకు అందించవలసిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు . ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి రాజశేఖర్ మాట్లాడుతూ భారత భూమిపైన జన్మించిన మనం మన సనాతన సాంప్రదాయాలను హైందవ ధర్మానికి సంబంధించిన ఇటువంటి ఉత్సవాలను తప్పనిసరిగా జరుపుకోవాలని అని అన్నారు . శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు . పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఎం లక్ష్మి శైలజ సౌదర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా అకట్టుకునేలా జరిగాయి పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

గడపగడపకీ మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 10 వార్డు ఇందిరానగర్-2 సచివాలయం పరిధిలో గడపగడపకి మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వి ఎమ్ ఆర్ డి ఏ చైర్మన్ , విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరయ్యారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. జగనన్న ప్రభుత్వంలో ఇప్పున్న సంక్షేమ ఫలాలు గురించి ప్రజలకు వివరించారు.

ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తుందని ఆమె తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కుట్రలు చేసిన జగనన్నను ప్రజలు హృదయాల్లో నుంచి తొలగించలేరు అన్నారు.

తూర్పు నియోజకవర్గం అభివృద్ధి ప్రధాన లక్ష్యమని, గత ప్రభుత్వ మాదిరి జన్మభూమి కమిటీలు కాకుండా వాలంటీర్ వ్యవస్థ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి నేరుగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగుపిల్ల అప్పలరాజు , రాష్ట్ర ఎడ్యుకేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పతివాడ కనకరాజు వెంకటలక్ష్మి, రాష్ట్ర అదనపు కార్యదర్శి చిర్ల రాజు కుమార్ ,వైద నారాయణరావు, బమ్మిశ్రీను, తులసి ,కనకల కృష్ణ, కస్తుబాబు, , ప్రసాద్,అప్పారావు, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

మెడికవర్ హాస్పిటల్‌లో బ్రేయిన్ అన్యూరిజంకు విజయవంతంగా చికిత్స

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): మెదడులో రక్తనాళం 33 మిల్లిమీటరు వాపుకు గురై తీవ్రమైన తలనొప్పి, దృష్టిలోపంతో ప్రాణాపాయస్థితిలో వున్న రోగికి అతి క్లిష్టమైన శస్త్ర చికిత్సను ఆరిలోవ మెడికవర్ ఆస్పత్రి విజయవంతంగా నిర్వహించింది. దేశంలో ఇంత ఎక్కువ పరిమాణంలో రక్తనాళం ఉబ్బిన (బ్రేయిన్ అన్యూరిజం)56 ఏళ్ళ మహిళకు శస్త్ర చికిత్సను నిర్వహించి మెడికవర్ రికార్డు నెలకొల్పింది.ఈ సందర్భంగా గురువారం ఆరిలోవ మెడికవర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మెడికవర్ వైద్యబృం మాట్లాడుతూ మెదడులో రక్తనాళాలు ఉబ్బితే 30-40% మంది మరణిస్తారన్నారు. బ్రేయిన్ అన్యూరిజం శస్త్ర చికిత్సలను వేయికి పైగా విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ శివశంకర్ దలాయ్ తో పాటు వైద్యులు మహంత్ ,మహదేవ్ ,ప్రసాద్ అరవింద్ 12 మంది వైద్య బృందం మూడు గంటలు పాటు మహిళా రోగికి శస్త్రచికిత్స జరిపి కాపాడారు.

విశాఖపట్నంలో పన్నెండు లే ఔట్లలో 3000 టిడ్కో గృహ ప్రవేశాలు

పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): :ఆగస్టు చివరి వారం లో విశాఖ పట్నం లో 3000గృహాలు గృహప్రవేశం జరిపేందుకు నన్నాహాలు చేస్తున్నట్లు ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్‌అన్నారు. పర్యటనలో భాగముగా నేడు విశాఖపట్నంలో ఉడా కార్యాలయంలో మూడవ అంతస్తులో గల టిడ్కో కార్యాలయంలో విశాఖపట్నం జిల్లా అనకాపల్లి జిల్లాల్లో జరుగుతున్నటువంటి, టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతి పై సంభందిత కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది,టిడ్కో ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్ట్ డైరెక్టర్ యూ.సి.డి.జె.వి.యం.సి వారితో కలిసి సంయుక్తంగా జరిగిన విస్తృత స్థాయి సమావేశములో పాల్గొని పరిశీలించారు.ఈ సమీక్ష సమావేశములో చైర్మన్ కి ఇంజనీరింగ్ అధికారులు పుష్పగుచ్ఛంతో ఘనముగా సత్కరించారు.అనంతరం ఆయన ఇంజనీరింగ్ అధికారులను కాంట్రాక్టింగ్ ఏజెన్సీలతో మాట్లాడుతూ వారీగా వారి యొక్క కార్యాచరణను లబ్ధిదారులకు ఋణమంజూరు విషయమై ప్రాజెక్ట్ డైరెక్టర్ యూ.సి.డి వారిని అడిగి తెలుసుకున్నారు.జ.వి.యం.సి పరిధి లో గృహ ప్రవేశాల ప్రారంభ్ తృమునకు కార్యాచరణ చేస్తున్నటువంటి రాజీవ్ కాలనీ, గౌరినగర్, ముత్యమాంబ కాలనీ, పైడిమాంబ కాలనీ, చిలకపేట, సీహార్స్ పరవాడ ఈ రాతివెరువు ఆదర్శగ్రామం ప్రాజెక్ట్ లోకేషన్స్ లలో ఈ క్రింద అంశాలపై వివరముగా చర్చించడం జరిగిందన్నారు.మిగిలిన 21 లే ఆఫుట్ లతో పాటు ఎలమంచిలి నర్సీపట్నం పురపాలక సంఘాలలో త్వరితంగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించే ప్రణాళిక తయారు చేసి డిసెంబర్ 22 నాటికీ అన్ని గృహాలను అందించాలని నిర్దేశించడమైనదన్నారు.పర్యావరణం పరిరక్షణ లో భాగముగా బయోపెస్సింగ్ విధానములో టిడ్కో గృహ సముదాయాలలో వన మిలియన్ మొక్కలు నాటే కార్యక్రమమును ప్రతీ ఒక్కరూ భాధ్యతగా చేపట్టాలని సూచించడం జరిగిందన్నారు.ఈ సమీక్ష సమావేశములో 24192 ఇళ్లను నిర్మించడం జరుగుతుందని ప్రభుత్వం ప్రతిష్టాత్మకము గా చేపట్టిన నవరత్నాలు పేదందరికీ ఇళ్ళు పై.ఎస్.ఆర్.జగనన్న నగర్ జి03 గృహ నిర్మాణ పథకములో భాగముగా విశాఖ వెస్ట్ నియోజకవర్గం లో ముఖ్యమంత్రి పాదయాత్రలో ఏ.కే.సి కాలనీ లో పర్యటించి పక్క గృహాలను నిర్మిస్తామని మాట ఇవ్వడం జరిగింది . దరిమల ఇళ్ళు నిర్మించటానికి ప్రభుత్వం నుండి అనుమతి లభించిందని తదనుగుణంగా కార్యాచరణ రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించడం జరిగిందన్నారు .ఇంకనూ పూర్తి చేయవలసిన పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి డిసెంబర్-2022 నాటికి ప్రారంభోత్సవము నకు సిద్ధము చేయాలని సదరు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారిని కోరడం జరిగింది.అదే విధముగా లబ్ధిదారులకు ఋణాల మంజూరు కల్పించే విషయములో ప్రభుత్వం నూతనముగా జారీ చేసినటువంటి మార్గదర్శకాలపై యూ.సి.డి ఇంజనీరింగ్ అధికారులకు స్వయముగా తెలియజేయడం జరిగింది తదనుగుణంగా సంభందిత కలిసి కార్యాచరణను రూపొందించి బ్యాంక్ అధికారులు మరియు యూ.సి.డి అధికారులు కలిసి సమన్వయముతో పనిచేసి లబ్ధిదారులకు పీఠైనంత త్వరగా రుణాలు అందించి ప్రభుత్వము నిర్దేశించిన విధముగా టిడ్కో గృహ ప్రవేశాలు జరిపి లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేసి వారికి యాజమాన్య హక్కు పత్రాలను ఇంటి తాళాలను అందించే కార్యక్రమము చేపట్టాలని సూచించడం జరిగింది. బ్యాంకు లన్ని ఎస్ ఎల్ బి సి లో ఇచ్చిన లోన్స్ కు రెండు సంవత్సరాల మారటోరియం పీరియడ్ ఉన్నందున బ్యాంకు లకు ఎటువంటి వడ్డీ చెల్లించిన అక్కర్ బ్యాంకు లు ఎక్కడైనా ఇటువంటి పరిస్థితి ఉందే బ్యాంకు అధికారులను వెంటనే తెలియజేయాలని కోరడమైనదన్నారు.పైన తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరింటెండింగ్ ఇంజనీర్ డి.నరసింహ మూర్తి , యూ.సి.డి ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.పాపునాయుడు ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ డి. ఎన్.ఆర్. సుధాకర్ , డిప్యూటి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి.ఉమా మహేశ్వరి, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ బ్యాంకు లింకేజ్ ప్రసాద్ వారి సహాధ్యాయులు సి.ఎల్.టి.సిలు,అసిస్టెంట్ ఇంజనీర్స్, వారి సిబ్బంది,కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారి సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి అమర్ నాథ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక ఎంవీపీ కాలనీలోని గాదిరాజు పాలసీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్య క్రమంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని బాలగోపాలునికి ఉయ్యాల సేవ చేశారు. హరేకృష్ణ మూవ్మెంట్ వ్యవ స్థాపకగురువు శ్రీ శ్రీమద్ భక్తి వేదాంత ప్రభుపాదుల చిత్ర పటానికి పుష్పాలు అర్పించి హారతి ఇచ్చారు. హరేకృష్ణ మూవ్మెంట్ ప్రెసిడెంట్ భక్తదాస మంత్రి అమర్ నాథ్ కి తీర్థ ప్రసాదములు అందించి శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను శ్రీ భక్తి వేదాంత స్వామిప్రభుపాదుల వివరించారు. ఈ సందర్భంగా అమర్ నాథ్ మాట్లాడుతూ హరే కృష్ణ మూవ్మెంట్ వారు భక్తితో పాటు సమాజసేవ చేస్తున్నారని , కరోనా సమయములో కేజీహెచ్ లో రోగులకుభోజన ఏర్పాట్లు చేయడం గొప్ప విషయమని కొనియాడారు.

శ్రీ కన్యకా పరమేశ్వర ఆలయంలో త్రిదండి దేవనాథ జీయర్ స్వామి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దేవస్థానం సంఘం, వికాస్ తరంగిణి అనకాపల్లి జిల్లా ఆధ్వర్యంలో శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి శిష్యులు శ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి గురు పౌర్ణమి నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు చాతుర్మాస దీక్షలో ఉన్నారు. శ్రీ పెద్ద జీయర్ స్వామి వారు ఆలయంలో స్థాపించిన రామస్థూపం పద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శ్రీకన్యకాపరమేశ్వరీ దేవస్థానం కళ్యాణమండపంలో విష్ణు సహస్రనామ పారాయణ చేశారు . స్వామి వారు మాట్లాడుతూ. ధర్మ ఆచరణకు ఉపయోగకరమైనటువంటి విశేషాలు. విద్యకు వినయం, వినయంతో ధర్మం, ధర్మంతో సుఖం లభిస్తుందని అన్నారు. అలాగే అందరూ కూడా వారి యొక్క ఉన్నత విద్యతో నడవడిక లోకంలో వ్యవహరించే తీరు, నలుగురిలో మన నడవడిక ఏ విధంగా ఉండాలి అని విద్యార్థులు అందర్నీ ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో. ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు కోశాధికారి ,శ్రీధరాల సోమరాజు, వికాస్ తరంగిణి సమన్వయకర్త దేవత యర్రం శెట్టి నాని, వికాస్ తరంగిణి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గ్రంధి మానిక్యం, ఉపాధ్యక్షులు కొత్తూరు లక్ష్మాజి, కార్యదర్శి సాన తిరునాడ్, కోశాధికారి యు సూర్యనారాయణ, దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24x7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24x7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24x7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌ఈడీ స్క్రా, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.

వివరములకు సంప్రదించండి.

9393949345, 8247526179

జనహిత మ్యాట్రిమోనీ

తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ,

(కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు)

విశాఖపట్నం-530003

తేది : 21-8-2022, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 400 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :

9393949345, 8074541283

9030841841 (సాయి గణేష్ : హైదరాబాద్)

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.